కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి
సిద్ధమకరధ్వజ
శరీరములోని అన్ని కలిమి అణగి
గ్రంథి పెరుగుదలకు, అవయవము
లకు తగ్గినవాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ
ప్రైవేట్ లిమిటెడ్,
18/1. & 19. లోయర్ చిత్పూర్ రోడ్
కలకత్తా - 1.

Regd. No. M. 1118

సంపుటం 47 సంచిక 110

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

1895 నుంచి
నిర్దుష్టమైన వజ్రముల కొరకు
సురాజ్‌మల్స్
313, ESPLANADE, MADRAS.

301187

బుధవారం 20-7-1960 xxx THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

పోచంపాడు ప్రాజెక్టు మూడవ ప్రణాళికలో కూడా అసంభవం

ఆంధ్రలో కొత్త ప్రాజెక్టులకు డబ్బు చాలదని కేంద్ర ఉపమంత్రి జవాబు

ఆర్.బి. 47 విమానం కూల్చివేత

రష్యాకు అమెరికాతీవ్రనిరసన

వాషింగ్టన్, జులై 18: జులై 1 వ తేదీన తన ఆర్. బి. 47 విమానాన్ని బర్కిటిక్‌లో కూల్చి అందులోని వైమానికుల నిరువురిని నిర్బంధించిన దుడుకు అమెరికా రష్యాకు తన తీవ్రమైన ఆక్షేపణ తెలియచేస్తూ ఆ చర్యకు అశ్చర్యం కలిగించేదిగా పేర్కొన్నది.

సోవియట్ విదేశాంగశాఖకు పేదు అందచేయబడిన పత్రంలో అమెరికా, తన వైమానికులను వెంటనే విడుదల చేయాలనే కోరికను పునరుద్ఘాటిస్తూ తమ వైపెడ్ స్టేట్సు రాయబార కార్యాలయోద్యోగి ఒకరు వైమానికులను వెంటనే చూసే లేర్పాటు చేయాలని కోరింది.

ఇప్పుడు అమలు జరుగుతున్నవాటిని పూర్తి చేస్తే చాలని భారత ప్రభుత్వ భావం

అంచనాలో నూటికి 5 వంతులు ఖర్చుగాకపోతే ప్రణాళికలో వంశధారకుకూడా అవకాశం శూన్యం

హైదరాబాద్, జులై 19: కేంద్ర ప్రభుత్వ ఉపమంత్రి శ్రీ జెనుఖ్‌లాల్‌హథీ నిన్న ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాటాడుతూ పోచంపాడు ప్రాజెక్టు తృతీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చే విషయమై ఇదమిద్ధమని చెప్పలేమన్నారు. తృతీయ పంచవర్ష ప్రణాళికలో రెండవ పంచవర్ష ప్రణాళికలో ప్రారంభించిన ప్రాజక్టుల నిర్వహణకే దాదాపు రు. 90కోటు అవసరమనీ అందువల్ల కొత్త ప్రాజెక్టులు ఎంతవరకు సాధ్యమో చెప్పడం కిష్టమనీ అన్నారు.

అయితే గోదావరిపై పోచంపాడు ప్రాజక్టు సెలుగుదులో పడినదని తెలంగాణా ఆంధ్రప్రాంత సభ్యులు వెల్లడించిన భయం కేంద్ర ఉపమంత్రి వెల్లడించిన అభిప్రాయము వల్ల బలపడింది తృతీయ పంచవర్ష ప్రణాళికలో నీటిపారుదల కార్యక్రమాలకు కేంద్రం రు 650 కోట్లు కేటాయించింది. ఇందులో రు.470 కోట్లు రెండవ పంచవర్ష ప్రణాళికలో కేటాయించిన ప్రణాళికల అమలుకే సరిపోతుంది. అదిగాక రు 80 కోట రూపాయలు మురుగునీరు పారుదల, వరద నిరోధక పథకాలకు కేటాయిస్తున్నారు. అందులోనూ పంజాబ్‌లోని బియాస్ ప్రాజక్టుకు 60 కొట్లు, గండక్ ప్రాజక్టుకు రు 20 కోటు అవుతుందని అంచనా వేస్తున్నామన్నారు.

మిగతా రు 50 కోట్ల రూపాయలలో ఇతర రాష్ట్రాలు అన్నింటికీ సహాయం చేయవలసి వుంటుంది. అందువల్ల నీటి పారుదల పథకాలకు ప్రణాళికా సంఘం కేటాయించిన మొత్తము చాలదని అందాళన బాగా వున్నది. అందులోను కేంద్రంలో ఆహార కొరత వున్నదని ఎంచి నప్పుడు ఇంత కొద్దిమొత్తము ఎందుకు కేటాయించారో దుర్గ్రాహ్యంగా వున్నది.

తృతీయ ప్రణాళికలో నీటి పారుదల పథకాలను ఆంధ్రలో అమలు చేయడానికి 110 కోట్లు రూపాయలు ప్రణాళికా సంఘమువారు సూచియిచారాలో కేటాయించారు. ఇందులో ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పని జరుగుతున్న నాగార్జునసాగర్ ప్రాజక్టుకు 56 కోట్లు ఇస్తున్నామని, ఆ ప్రాజక్టు పూర్తిఅయితే ఫలసాయానికి కొత్త భూములు రాగలవని శ్రీ హథీ అంటున్నారు. నాగార్జునసాగర్ ప్రాజక్టు తెలంగాణాలో కొంత ప్రాంతానికి తోడ్పడినా బాగా వెనుకబడిన ఆరు జిల్లాలకు ఉపయోగపడే పోచంపాడు ప్రాజక్టును ప్రారంభించే విషయంలో ఇప్పుడు నిర్వహిస్తున్న ప్రాజక్టులు వెంటనే పూర్తి చేస్తే మంచిదనే ధోరణిలో కేంద్ర ప్రభుత్వము వున్నది.

పోచంపాడు, వంశధారకు ఆటంకాలా?

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మొత్తము పథకానికి కేటాయించిన సొమ్ములో నూటికి 5 వంతులు ఖర్చు అయిన ప్రాజక్టులనే తతీయ ప్రణాళికల జాబితాలోకి తీసుకుంటామని, మిగతా కొత్త ప్రాజక్టుల లెక్కలోకి వస్తాయని ప్రణాళికా సంఘము ఆంధ్ర ప్రభుత్వానికి తెలియజేసినది. ఆలెక్కకు వస్తే వంశధారకు ఈ ఏడాదిలో దాదాపు 70 లక్షల రూపాయలు ఖర్చు చేయ వలసివుంది. చెయకపోతే, రాష్ట్ర ప్రభుత్వము పథకాన్ని నుంజారు చేసినా ఆ ప్రాజక్టు నిర్మాణానికి కేంద్రము వస్తువన్నా ప్రయోజనము లేదు.

పంద ఏళ్లుగా ఒరిస్సాతో తగాదా వున్న వంశధారతనవు పరిష్కారమైనా, గొట్టబద్ధ రిజర్వాయరు నిర్మాణానికి ఉభయ ప్రభుత్వాలు కేంద్రజల విద్యుత్ మండలికి వ్రాసినా ఆ ప్రాజక్టు సమూనాలు ఇంకా తయారుకాలేదు గనుక రెండవ ప్రణాళికలో నిర్మాణానికి కొంత జాగుకావచ్చునని కేంద్రము భావిస్తోందట. వంశధారప్రాజక్టుపని వెంటనే ప్రారంభము కాకపోతే ఆ ప్రాంతాల ప్రజలు తృప్తిపడరు.

మైసూరు అభ్యంతరం

పోచంపాడు ప్రాజక్టుకు డబ్బు ఎక్కడినుంచి వస్తుందనే ప్రశ్న సు ప్రణాళికా సంఘంవారు అడుగుతున్నారు. అంతేగాక యుక్తించిత్ సంబంధమువున్న బొంబాయి ప్రభుత్వ మేగాక ఎల్లాంటి సంబంధము లేని మైసూరు ప్రభుత్వము కూడా పోచంపాడు ప్రాజక్టు కట్టరాదని ఆక్షేపణను శేంద్రానికి తెలిసిందంటే అంతకన్న ఆశ్చర్యమైన వార్త మరొకటివుండదు. వాస్తవానికి గోదావరిపై పోచంపాడు ప్రాజక్టు నిర్మాణానికి

4 వ పేజీ చూడుడు)

ప్రణాళికా సప్తాహోత్సవ సందర్భంలో హైదరాబాదులోని యువతీ మండలిలో ప్రత్యేక వైజ్ఞానిక ప్రదర్శనం జరిగింది. నృత్యంచేసిన ఒక బాలికను ముద్దాడుతున్న గవర్నర్ శ్రీ శర్మా.

పాఠశాలల్లోని వైద్యే సిబ్బంది పిల్లలకు ప్రత్యేక దుస్తులు

రు.200లోపు ఉద్యోగులకు ఉచితంగా సప్లై

న్యూఢిల్లీ, జులై 18: రైల్వే ప్రాథమిక పాఠశాలల్లో చదువుకు నే రైల్వే ఉద్యోగుల పిల్లలంతా 40 వేల మందికైనా పాఠశాలలు తెరచినప్పటి నుండి ఒకరకపు దుస్తులు ధరించవలసి వుంటుందని తెలిసింది.

రు. 200 ల లోపుగా జీతాలు తీసుకొనే రైల్వే ఉద్యోగుల పిల్లలకు ఈ దుస్తులు రైల్వే అధికారసంస్థలు ఉచితంగా యిస్తవి. తక్కిన ఉద్యోగుల పిల్లలకు ఈ దుస్తులను వాటికయిన ఖర్చుకే యిస్తారు.

ప్రతిఒక్కరికీ 8 జతల దుస్తులు, తలికొలం ప్రత్యేక దుస్తులు ప్రతి సంవత్సరం యివ్వబడుతాయి. ఈ పథకంక్రింద రైల్వేశాఖకు సంవత్సరానికి రు. 10 లక్షలు ఖర్చుగావచ్చును.

పరిశోధనలలోనే రైల్వే ఉద్యోగుల పిల్లలమధ్య ఏకత్వ, సంఘీభావాలను పెంపొందించేందుకు ఒకరకపు దుస్తులు ధరించవలెనని నియమించడమైందని వేదు ఢిల్లీలో వివరించారు.

విద్యార్థులు ముంజేతివరకు చేతులు నిడి చొక్కాలు, నీలపు నిక్కర్లు, విద్యార్థినులు తెల్లటి జాకెట్లు, నీలపు పావడాలుధరించి పాఠశాలకు వెళ్లుతారు.

రైల్వే ఉద్యోగుల కుటుంబాలకు ఆదాయ ముంజేటట్లుగా ఈ గుడ్డలు కుట్టేపని రైల్వే చేతిపనుల కేంద్రాలకు అప్పచెపుతారు.

జీవనోపాధికై వచ్చిన పాకిస్థానీలు

అమృతసర్, జులై 18: పాకిస్థానకు సంబంధించిన ఇరుపురు మహమ్మదీయులు సరిహద్దులను అతిక్రమించి భారతదేశంలో పాస్‌పోర్టు నిబంధనలను నుల్లంఘించి ప్రవేశించుటంగా పోరదనవాలా సరిహద్దు పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన మహమ్మదీయులిద్దరూ జీవనోపాధి నన్వేషిస్తూ భారతదేశంలో ప్రవేశించామని పోలీసులకు చెప్పారు. అభ్యంతరకరమైన వేవీ వారివద్ద లభించలేదు.

దక్షిణ అమెరికా విదేశాంగ మంత్రుల సమావేశం

వాషింగ్టన్, జులై 19: అమెరికా ఖండపు ఐక్యతికు ఏర్పడ్డ ప్రయత్నాలను గురించి చర్చించేనిమిత్తం దక్షిణ అమెరికా విదేశాంగ మంత్రుల సమావేశం ఒకటి ఏర్పాటు చేయాలన్న పెరూ నియా ప్రతిపాదనకు క్యూబా వోటు చేస్తుందని దక్షిణ అమెరికా రాజ్యాల మంత్రుల సమావేశంలో తెలియవచ్చింది.

అమెరికా సమర్థిస్తున్న పెరూనియన్ తీర్మానంపై మంత్రుల వోటుచేయవలసివుంది.

భూమ్యాకాశాలలో అణుయుద్ధ ప్రభావం

యు-2 విమాన విహారాలపల అమూల్య సమాచార సేకరణ: అమెరికా వెల్లడి

వాషింగ్టన్, జులై 18: అణుశక్తి అయుధాల యుద్ధం గనుక వస్తే ప్రపంచం మొత్తంమీద అణువర్షపతనం ఎంతగా ఉండేదీ తెలుపైన శాస్త్రీయ సమాచారం యు. 2. విమాన విహార పరిశోధనలవల్ల తెలిసిందని గత రాత్రి అమెరికా రక్షణశాఖవారు ప్రకటించారు.

అణుశక్తి ప్రయోగాలవల్ల వెలువడే మృత్యుధూళి అంతరిక్షంలోని స్ట్రాటోస్ఫియర్‌లో ఏ విధంగా వ్యాపించి ఏ పరిణామాలను సృష్టిస్తుందో కూడా యీ పరిశోధనలవల్ల కనుగొనబడింది.

ఈ పరిశోధనలు చేస్తున్న యు. 2. విమానాలలో ఒకదానిని మే 1 వ తేదీన రష్యా కూల్చివేయటం జరిగింది. ఆ తరువాత రష్యా అంతరిక్షంలో ప్రయోగాలు జరుపటం అమెరికా మానుకుంది. ఈ పరిశోధనలు జయప్రదం కావటానికి తమ అంతరిక్షాలలో యు. 2. విమానాల విహారం చనిచ్చిన బ్రెజిల్, చెనిజాలా, బోలీవియా, పెరుగ్వే దేశాలకు యీ ప్రకటనలో కృతజ్ఞత తెల్లడించబడినది.

భాయీ సాబ్

"అనవసరం - ఈ మొక్కలు కొనకు; దండగ. మా తోట మాలితో చెప్పి ఆ పీను పరండాలో పెట్టివుంచిన పూల మొక్కల కుండీలే కొన్ని ఇంటికి తెప్పించి పేస్తా."

కాంగోలో బెల్జియం సేనల దురాక్రమణకు ఫ్రాన్స్ ముద్దతు

రష్యా బెదరింపులకు గట్టి జవాబు చెప్పాలని అమెరికాకు డిగాల్ లేఖ

సోవియట్ జోక్యానికి సమితి వైముఖ్యం

పారిస్, జులై 19: కాంగోలో శాంతిస్థాపనకు సాయుధ దళాలను విడుదలచేయగలనని సోవియట్ యూనియన్ పదే పదే చేస్తున్న బెదరింపులకు మరింత తీవ్రమైన సమాధానం చెప్పవలసిందని అమెరికా ప్రభుత్వాన్ని ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్ కోరినట్లు అభిజ్ఞవర్గాలు నిన్న పేర్కొన్నవి.

మంగళవారంలోగా బెల్జియన్ దళాలను సమితిసేనలు కాంగోనుంచి వెళ్లగొట్టకపోతే తాను సోవియట్ సహాయం కోరవలసి వుంటుందని కాంగో ప్రధాని శ్రీ లుముంబా చేసిన సూచనను సమితి సహాయ ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హమర్‌షోల్డ్ తిరస్కరించారు. కాంగో సెనెట్ కూడా రష్యా జోక్యం పట్ల విముఖత చూపింది.

300 టన్నుల ఆయుధాలతోను, మందుగుండుతోను పోలిష్ నౌక ఒకటి కాంగోరేవు మాటోడి చేరినట్లు బెల్జియమ్ రేడియో ప్రకటించగా ఒకవేళ అది నిజమయితే సమితిసేనల అజమాయిషీలో దానిని వుంచగలమని శ్రీ బంచ్ విశదం చేసినట్లు తెలుస్తున్నది.

కాంగోలో పరిస్థితిపై చర్చకు భద్రతామండలి బుధవారంనాడు సమావేశమౌతున్నది.

సేనాధిపతి వివరణ

కాంగోలోని సమితిదళాల సర్వాధికారి శ్రీ కార్ల్ వాన్ హార్న్ తమను సమర్థించుకొంటూ చేశారు. ప్రజలు "రక్షణకు" ప్రకటించి బెల్జియన్ దళాలను తిరిగి వెళ్లమనడానికి తగినంత స్వేచ్ఛ సమితికు లేదని ఆయన స్పష్టపరిచారు.

బెల్జియన్ దళాలు 12 గంటలలోగా కాంగో గడ్డపదాటవలెనని కాంగో పార్లమెంటు విధించిన పథకాన్ని బెల్జియం పాత నిల్లలో తీర్మానించింది.

కాంగోపట్ల అమెరికా నౌకా సిమానాలు

అమెరికా పెద్ద నౌక ఒకటి కాంగోనదీ గవ్వారంవద్ద లంగరు వేయబడివుందని, దానినుంచి విమానాలు కాంగో పైపు వెడుతున్నవని మాస్కో రేడియో నిన్న ప్రకటించింది.

పాలిస్బరీలో (దక్షిణ రొడీషియా) ఫెడరల్ ప్రధాని సర్ రాయ్ వెలెన్స్కీ నిన్న ఒక ప్రకటన చేస్తూ కాంగోనుంచి విడిపోయిన కటంగా సైనిక సహాయానికి చేసిన అభ్యర్థనను సులభంగా త్రోసిపుచ్చుతామని అన్నారు.

దీనివల్ల కాంగోలో పరిస్థితి తీవ్రమైనట్లు బెల్జియమ్ ప్రధాని శ్రీ వాన్‌డెన్ బ్రాన్‌షెల్ బ్రస్సెల్స్‌లో ప్రకటించారు.

అటాంటికోనుంచి దుష్ప్రచారం

కాంగో ప్రజలు ఈ ద్వేషాన్ని అరికట్టివేయడానికి అట్లాంటిక్ సమితి వ్యవస్థ వినియోగింపబడుతున్నదని ఐక్యరాజ్యసమితిలోని సోవియట్ వాకీయా ప్రతినిధివర్గం ఒక నివేదికను ఇతర దేశాల వారికి అందజేశారు.

కాంగో వ్యవహారాలలో జోక్యానికి పంపబడిన బెల్జియమ్ సైన్యాలు అట్లాంటిక్ రాజ్యాల విమానవాహకాల నుంచి ముఖ్యంగా పట్టణాలనుంచి బయలుదేరివస్తున్నట్లు అందులో కలదు.

కాంగో విషయంలో రష్యా చెప్పిన పలుకు అమెరికా గట్టిసమాధాన మివ్వవలెనని ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్ భావిస్తున్న సంగతిని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ హెర్టర్ వెంటనే తెలుపవలసిందని వాషింగ్టన్‌లోని ఫ్రెంచి రాయబారి ఆదేశించబడినారు.

రష్యా అట్టి హెచ్చరికలు చేస్తున్నా

(4 వ పేజీ చూడుడు)

రష్యా నౌకలపై కెనడా విమానాలు ఎగురవు

హోవార్డ్‌గ్రీన్ ప్రకటన

ఒట్టావా, జులై 18: ఉత్తరఅట్లాంటిక్ సముద్రంలోని సోవియట్ నౌకలపై విహరించవద్దని కెనడా ప్రభుత్వం తమ విమానదళానికి సంబంధించిన పైలాకులకు ఆదేశించిందని కెనడా విదేశీ వ్యవహారాలమంత్రి హోవార్డ్‌గ్రీన్ నేడు పార్లమెంటులో తెల్లడించారు. సోవియట్ రాయబారి కార్యాలయం కోరికమీద యీవిధంగా ఆదేశించటం జరిగిందనీ, సోవియట్ రష్యా తన అధ్యర్థనలో గతంలో జరిగిన అలాంటి నాలుగుసందర్భాలను పేర్కొన్నదనికూడా ఆయన కామన్సు సభవారికి తెలియచేశారు.



ఆంధ్ర రాజధానిలో ప్రణాళికా సప్తాహసందర్భంలో పెద్దఊరేగింపు చార్‌మినార్ వద్దనుంచి బయలుదేరినప్పటి దృశ్యం.

ప్రకటన

మంజూరు నిర్మాణానికి టెండరు నోటీసు

జుంచిరెడ్డిపాలెం పంచాయతీ

ఈ దిగువ కనుబరచిన పనికి సీలు టెండర్లు 29-7-60 తేదీన శుక్రవారము సా-14 గంటలలోగా పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడును.

"పనులకు కావలసిన నిర్మాణము." ఎస్టిమేటు మొత్తం రు. 17000/- కళాపత్తు రు. 850/- వితరణలను పంచాయతీ ఆఫీసులో పనిచేయు కాలమందు తెల్పుకొనవచ్చును. ఎస్. రామకృష్ణారెడ్డి, ఎగ్జిక్యుటివ్ ఆఫీసరు.

జుంచిరెడ్డిపాలెం. నెల్లూరుజిల్లా.

నూజివీడు పంచాయతీ

టెండరు నోటీసు

ఈ దిగువపానిని చక్కబరుచేయు నిమిత్తము సీలు చేసిన కవర్లలో టెండర్లు 25-7-60 సాయంత్రము 4 గంటకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసు గారిచే తీసుకొనబడును. పదవ టెండర్లు అదే తేది 4-30 లకు టెండరు కాళ్ల మొదటుగాని, వారి ఏజెంట్ల మొదటుగాని తెరువబడును. అందుకు సంబంధించిన షరతులు యితర వివరములు పంచాయతీ ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

వివరములు — డిపాజిట్టు

1. 1960-61 సంవత్సరమునకు స్ట్రీటులకి లైట్లు వేసి చక్కబరచుట. రు 50/-
2. ఇనుపగేటులు 25, కొయ్య గేటులు 25 చక్కబరచుటకు రు 20/-

తులం తపంజయరావు, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, నూజివీడు, 11-7-60.

విజయవాడ మునిసిపాలిటీ

ప్రకటన

విజయవాడ మునిసిపాలిటీకి సంబంధించినదేమనగా ఫారము 22, 27 నెంబర్లు గల స్థానములలో తి 1-8-1960 నుండి తి 31-8-61 అగాగా 8 నెలలు మాత్రం పనిచేయు పై నెంబర్లలో గడ్డి కోసుకొనుటకు తి 29-7-1960 తేదీన మునిసిపల్ ఆఫీసులో సాయంత్రం 4 గంటలకు బహిరంగముగా మునిసిపల్ కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు గారిచే వేలము చేయబడును. పాట పాడదలచిన వారు రు 100/- డిపాజిట్టు చెల్లించి పాటలో పాల్గొనవలయును.

1960-61 వ సంవత్సరము పోటికి కేటగిరీలోని సామాన్య మరియు ప్రత్యేక షరతులు ఇందులకు వర్తించును.

(సం) అజిత్ సింగ్, కమిషనర్ & స్పెషల్ ఆఫీసరు. విజయవాడ మునిసిపల్ ఆఫీసు, విజయవాడ.

ఫిలింస్ డివిజన్, బొంబాయి.

ఫిలింస్ డివిజన్‌లో కాంట్రాక్టరుగా పెండు అప్రెంటిసు ఎడిటర్ల ఉద్యోగాలలో పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుతున్నవి. వేతనం: రు. 100-5-120 ఎ.ఎ-180 మరియు యితర అలవెన్సులు యివ్వబడును. (వేతనం స్కేలు మార్పు పెంచే అవకాశం గలదు). అర్హతలు: ముఖ్యమైనవి: (i) సెంట్రిఫ్యుగేషన్ రికార్డింగ్ & ఫోటోగ్రఫీ మరియు కొంత పరిజ్ఞానం. (ii) కనీసం 8 సెంట్ల కొలతు చలనచిత్రముల మెటీరియల్‌ను అనుభవము పొందగలరు. వయోపరిమితి: 25 యేండ్లు పిల్లల్ల పరిమితి, పెళ్ళాయిన్లు తెగలు, కొండజాతులకు, మాజీ సైనికోద్యోగులకు యివ్వదగినంతవరకు వయోపరిమితి పొడిగింపబడును.

ఈ ఉద్యోగములకు పెళ్ళాయిన్లు తెగల అభ్యర్థులకు కోటాలు కేటాయించబడినవి. కాని తగిన అర్హతలుగల దరఖాస్తుదారులు కానట్లయితే ఈ ఉద్యోగములు రిజర్వు చేయబడినవిగా భావించబడును. అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో బొంబాయికి ఇంటర్వ్యూకు స్వల్పకాలపరిధిలో హాజరు కావలెను. కేంద్రప్రభుత్వములోగాని, రాష్ట్ర ప్రభుత్వములోగాని పనిచేయు అభ్యర్థులు, లేక పెరిగాగవర్న్‌మెంటు ఉద్యోగులుగల తమ దరఖాస్తులను తమపై అధికారుల ద్వారా పంపవలెను. ప్రైవేట్ సంగతులో పనిచేయువారు తమదరఖాస్తులను నేరుగా పంపవచ్చును. తమ పేర్లు మరియు తమకు సమీపమందలి ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో నమోదు చేయించుకొనవలెను కాదు అట్టివారి పేర్లను మా ఆఫీసుకు పంపుచేయరు. పూర్తిగా విరక్తోద్యోగులు తమ దరఖాస్తులను పంపిన మీదట, అలా చేయకుండ తీసికొనబడవు.

దరఖాస్తులో అభ్యర్థి పూర్తిపేరు పుట్టిన తేదీ, అక్షరములలో (పూర్తి, యింటి పేరు (ఇంటి పేరు గీయబడలేదు) పుట్టినతేదీ, విద్యార్హతలు, అనుభవము, పెళ్ళాయిన్లు తెగలు పెళ్ళాయిన్లు తెగలలో పేరు కులము కు చెందినదియు తగిన వివరములు తెలుపుతూ, ముందుకు అవసరమైన పత్రికలు పట్టుకున్న. రోస్టర్ పత్రములు గల ఎంప్లాయిమెంటు కంట్రోలర్ ఆఫ్ ఫిల్మ్స్ డివిజన్ గవర్నమెంటు ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్, 24 పెడ్డర్ రోడ్, బొంబాయి-26 వారికి 30-7-60 తేదీలోగా చేరేటట్లు పంపవలెను. కవరుపైన "అప్లికేషన్లు ఎడిటరు ఉద్యోగమునకు దరఖాస్తు" అని వ్రాయవలెను. అసంపూర్తిగానున్న దరఖాస్తులు, గడువు దాటి దాఖలైన దరఖాస్తులు ఆలోచించబడవు. DA-688(4)/60

క్రీడారంగం

ఒలింపిక్ జట్టుపై మైసూర్ విజయం

బెంగుళూరు హాకి పోటీలో క్రిస్టీ ప్రతిభ: 2-1 గోలులు

బెంగుళూరు, జూలై 18: 1928 నుంచి వున్న ప్రపంచం ఒలింపిక్ హాకి ఛాంపియన్ షిప్‌ను నిలబెట్టుకొనేందుకై రోమ్‌కు వెళ్ళనున్న భారత ఒలింపిక్ హాకీజట్టుకూ, మైసూర్ రాష్ట్రజట్టుకూ నేడిక్కడ సెల్లినస్ పోలీస్ గ్రౌండ్‌లో పోటీ జరుగగా మైసూర్ జట్టు 2-గోలులతో గెలుపొందింది.

మైసూర్ గోల్‌కీపర్ క్రిస్టీ అత్యంత ప్రతిభావంతంగా ఆడినారు.

10 వేల మంది ప్రేక్షకుల సమక్షంలో జరిగిన ఈపోటీ ఫలితం బట్టి భారత ఒలింపిక్ జట్టు బలహీనమైనదని త్రోసివేయ వీలులేదు. మధ్యాహ్నం నుంచి వర్షం పడినందున నేలతడిసి జారి భారత ఆటగాళ్ళను చాలా ఇబ్బంది కలిగించింది. స్థానికులకు అది అలవాటయిపోయింది. భారత ఆటగాళ్లు జారుడు స్థలానికి అలవాటుపడి తెప్పరిల్లేసరికి పోటీకాలం కాస్తా జారిపోయింది.

పోటీ ఆదినుంచి అంత వరకు హుషారుగా సాగింది. ఒలింపిక్ ఆటగాళ్ళు షార్ట్ పాసింగ్‌లో ప్రత్యర్థులకంటె అధిక ప్రజ్ఞ చూపారు. అయితే నేల జారిపోతూ వున్నందువల్ల కొంచెం నెమ్మదిగా జాగ్రత్తగా ఆడవలసి వచ్చింది.

ఆటకాలం మొదటిభాగం మధ్యలో ఒక విచిత సమయంలో గోలును క్రిస్టీ (మైసూర్) మెలకువ వహించి నివారించారు. విరామ సమయం ఇంకా ఐదునిమిషాలు వున్నదనగా మైసూర్ రైట్ ఆర్మ్ కంట్రోల్ కార్నర్‌తో అందిని ఫౌరంగిగు అడులు పంపేసరికి ఒలింపిక్ గోల్‌కీపర్ అమ్మణగా ఏమీ చెయ్యలేకపోయారు(1-0),

విరామం సంతరం 15 నిమిషాలసేపు ఒలింపిక్ ఆటగాళ్ళు మైసూర్ రక్షణలో శృతంగానిబృంధించి దుర్కిరికిక్కిరిసి చేశారు. అందరికీతాట కలిగారుకాని మైసూర్ గోల్‌కీపర్ క్రిస్టీని భంగ పరచలేకపోయారు. పరిమిలా మైసూర్ ఆటగాడు కాళ్ళుకర్ర పడిపోగా అనుకున్న అంతిలో జంకలా పరుగిడి నలాపుడ్డీస్‌ను టక్కుని కొట్టాడు. అతడు తెలివిగా గోలుచేసి చేశారు. (2-0)

ఇంతలో ఐదు నిమిషాలు ఆట మిగిలిన సమయగా ఒక షార్ట్ కార్నర్‌తో ఒలింపిక్ ఆటగాడు (శ్రీ భోలా ఒకగోలు చేశాడు (2-1), అతడు మాండు మైసూర్ గోలుమీదు నుంచుల మధ్య-చిట్టి చిట్టిప్రయాణాలు జరిగి చాలాసార్లు అల్లకల్లంలాగా కన్పించినకాని గోలుకాలేదు.

పోటీ మొదటిభాగంలో మైసూర్ సెంటర్ ఫార్వర్డ్ అంథోనీకి గాయం తగలగా ఆయనను ఆటలకు తీసుకొని వెళ్ళారు. కొన్ని నిమిషాల అనంతరం ఆయన ఆటకు తిరిగివచ్చారు.

రెండవజట్ల ఆటగాళ్ళు పేర్లిమి: మైసూర్: క్రిస్టీ, అర్జుగిరి, మోహన్, రాయప్పన్, దాస్, సిద్ధలింగ భాస్కరన్, త్యాగరాజన్, అంథోనీ, దాబూడ్, సలాల్‌ద్దీన్.

భారత ఒలింపిక్ జట్టు: అమ్మణన్, రాంతారావు, జనున్‌లాల్ శర్మ, కిడ్డీయన్, అంటిక్, సెంబుందర్‌లాల్, బి. పాటిల్, పీటర్, జూలిపాల్, ఉద్దమ్ సింగ్, భోలా.

బెంగుళూరు కాస్మోపాలిటన్ నేడు, పోటీ అనంతరం, భారత ఒలింపిక్ జట్టుకు పౌరసన్మానం చేసింది.

మేయర్ శ్రీమతి ఇందిరమ్మ ప్రసంగిస్తూ భారత జట్టు తమపురిహుడా పోటీ ఛాంపియన్‌షిప్‌ను నిలబెట్టుకొనగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

మద్రాసులో పోటీ

20 వ తేదీన మద్రాసులో చెన్న రాష్ట్రం, భారత ఒలింపిక్ జట్టుకు పోటీ జరుగనుంది.

కృష్ణన్, బుడింగ్ ఓటమి

ఫైనల్సులో ఆస్ట్రేలియనుల విజయం

హాంబర్గ్ (పశ్చిమ జర్మనీ), జూలై 18: నేడిక్కడ అంతర్జాతీయ టెన్నిస్ టోర్నమెంటులో డబుల్స్ ఫైనలులో కృష్ణన్ (భారత్), బుడింగ్‌లను (పశ్చిమ జర్మనీ) పుడ్‌కాక్, ఎమర్సన్‌లు (ఆస్ట్రేలియా) (6-6,6-1,6-4 గేములతో ఓడించారు.

మ్రీల సింగిల్స్ పోటీలో బింబాలన్ ఛాంపియన్ పురూరి ఈ స్టర్ బ్యూనో (బ్రాజిల్) జర్మనీ ఆటకత్తె శ్రీమతి ఇ. బుడింగ్ పై 6-1, 6-1 గేములతో విజయ మొందింది.

పురుషుల సింగిల్స్ ఫైనలులో శ్రీ డబ్ల్యు పుడ్‌కాక్ (ఆస్ట్రేలియా) శ్రీ సి. [illegible]

లతో ఓడించారు.

డేవిస్‌కప్ పోటీలు

అమెరికా న్యూజిలాండ్‌ల గెలుపు

క్విన్సీ, జూలై 18: నిన్న నిక్కడ జేనిస్‌కప్ టెన్నిస్ అమెరికా మండలం మొదటి రౌండ్ పోటీలో అమెరికా కెనడాను 50 మ్యాచిలతో ఓడించి వేసింది.

రెండవ రౌండు పోటీ అమెరికా, మెక్సికోలకు మెక్సికో సిటీలో ఆగస్టు ఆరవతేదీ నుంచి జరుగుతుంది.

ఇదే మండలంలో పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో (ట్రినిడాడ్) న్యూజిలాండ్, వెస్ట్ ఇండీస్‌లకు జరిగిన మ్యాచీలో న్యూజిలాండ్ 3-0 మ్యాచీలలో ఆధిపత్యం సాధించింది. మిగిలిన రెండు మ్యాచీలలో న్యూజిలాండ్ ఒకవేళ ఓడిపోయినా మూడు మ్యాచీలలో గెలుచుకొని వున్నందువల్ల అంతిమ విజయం న్యూజిలాండ్ దే అవుతుంది.

సంగ్రహ వార్తలు

ఆస్ట్రేలియా టెస్ట్ ఫాస్ట్ బౌలర్ శ్రీ మెకిఫ్ మెల్బోర్న్‌లో 18 వ తేదీన ఒక ప్రకటనచేస్తూ "క్రీయింగ్"కు కొత్తనిర్వచనమిచ్చి వున్నట్టుటికి తన

ఏలూరులో ఈనెల 10 వ తేదీన ప్రణాళికా ప్రచార వక్తాహానికి ప్రారంభోత్సవం జరుపుతున్న పశ్చిమ గోదావరి జిల్లాకలెక్టర్ శ్రీ జె. ఎం. జక్కారిఖాన్, జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపిరాజు, భారత్ సేవక్ సమాజ్ ప్రాంతీయ వ్యవహార్త శ్రీ మాగంటి బాపిరాజు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ సి. హెచ్. వెంకట్రామయ్య గారలను చిత్రంలో చూడవచ్చు.

డెర్బీలో భూకంపం

కోబె జూలై 18: "డెర్బీ" నగరంలో నేటి ఉదయం మూడుమార్లు భూకంపం సంభవించింది. ఈ నగరంలో 60 వేలమంది నివసిస్తున్నారు. కోబెకు వాయవ్యంగా 100 కిలో మీటర్లలో ఈ నగరమున్నది.

భయపడి పోయిన చాలామంది పార్కుల్లోకి, బయటికి పరిగెత్తారు. భూకంపవల్ల ఇండ్ల కిటికీలు పెంటీ పీటర్ చర్చిపైన ఉన్న సిలువ కిందపడి పోయాయి. కాని ఎవ్వరికీ అపాయము సంభవించలేదని తెలుస్తున్నది.

బాలింగ్ రీతిని మార్చుకోవలసిన లేదన్నారు. తనుబంతి "త్రో" చెయ్యనని, ఐదుజోటలలో తన బాలింగ్ రీతికి ఎవ్వరూ ఆక్షేపణ తెల్పలేదని, అందుచేత తనవిధానాన్ని మార్చుకోవలసిన అగత్యం లేదని ఆయన అన్నారు.

చెన్నపురి ఆంధ్రమహాసభ నిర్వహిస్తున్న బ్రహ్మానందం స్మారకబాల్ బాడ్మింటన్ పోటీలలో 18 వ తేదీన "జి" తరగతి వారి పోటీలో ప్రసాద్ బ్రదర్స్, కిల్పాక్ ఎ క్లబ్ జి ఎపోని యోగ్యతనిస్తు 29-20; 29-20 పాయింట్లతోను, రహీంతుల్లా బ్రదర్స్, స్ప్రింగ్ బూస్ట్ బాడ్మింటన్ క్లబ్‌పై 18-29, 29-18, 29-20 పాయింట్లతోను ఓడించి వేశారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు — ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7, ఆంగ్లంలో వార్తలు — ఉ॥ 8; మ॥ 1-30; రా॥ 9]

గురువారం, జూలై 21:

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత 6-40 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 7-15 విజయవాడ వలె 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా. 8-30 ఇండియన్ మ్యూస్టుమ్స్ 8-35 హిందూస్థానీ సంగీతపరిచయము.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1 శ్రీ మహేశ్వర్ (ఉర్దూ) 1-30 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే) 2 మార్నింగ్ షోకేస్: తుంబిగా 2-10 ఉ. వా. 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాతావరణ సూచన ప్రసార సమాప్తి 3-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే).

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 మరాఠీ శ్రోతలకు 7-15 ఫుజల్ 7-80 విజ్ఞాన శాస్త్ర పరిశోధనా సమితి. వి. వి. రమణారావు 7-45 సుప్రభాత వలె 8-80 ఢిల్లీ నుంచి రిలే 8-40 విరామ సంగీతం 8-45 మార్నింగ్ షోకేస్: తుంబిగా 9-15 ఉ. వా. 9-30 జాతీయ నాటక కార్యక్రమము 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-(బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

(30-26 మీటర్లు)

మ॥ 12-30 ఎ వలె 1 వి. వాల్ సంబ్రమాన్ భాగవతర్ 1-30 ఎ వలె 2-10 జి. పాడయ్య కచేరీలు 2-30 వి. వాతావరణ సూచన 2-50 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

3-45 ఎ వలె 4-15 ప్రసారసమాప్తి.

సా॥ 6 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎ వలె 9-15 లలిత్ సంగీత్ 9-30 ఎ వలె 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తి రంజని, 7-15 ఎ. వెంకయ్య: నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ, 8-15 హిం. వా.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే) 1-00 ఎ. వెంకయ్య: నాదస్వరం, 1-30 రేడియో కళాశాల, 2-00 ప్రసార సమాప్తి, 3-30 పదులిస్, 3-45 మాధ్యమిక పాఠశాలలకు, 4-15 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ వలె, 7-45 రాగం, తానం పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 (ఢిల్లీ నుంచి రిలే), 8-40 లలిత సంగీతం, 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 జాతీయ నాటక కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

6-55 సుంగళగానం 7 తుదిప్పాడల్ గళి 7-10 కార్యక్రమ వివరణ (తమిళము) 7-30 కి. ఎస్. రాజం 8 మధుర గీతం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళం) 1 మహిళాసుందరి 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2 కి. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు (తమిళం) 2-40 వాతావరణసూచన.

సా॥ 5-30 పి. ఐ. వలేటిల్లె: నాదస్వరం 6-05 ప్రాంతీయ రెయిడియో 6-15 గ్రామస్థుల కార్యక్రమము (తమిళం) 7-15 కి. వా. 7-30 ప్రసంగము (తమిళము) 7-40 వాద్య సంగీతము 7-45 రాగం, తానం, పల్లవి (తిరుచ్చినుండి రిలే) 8-30 ఢిల్లీ నుంచి రిలే 8-40 వాద్య సంగీతం 8-45 సంగీతమాల కళలరం స్వామినాథన్: వీణ 9-30 జాతీయ నాటక కార్యక్రమము 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3,41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వలె 7-15 సంగీత సంజరి 7-30 ఎ వలె.

(211.3,41.32 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమం (తమిళం) 12-30 ఎ వలె 1 కదంబం 1-40 గానమంజరి 2 మధురగీతం 2-10 ఎ వలె.

(211.3,60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆంగ్ల 6-05 ఎ వలె 6-15 కార్యక్రమ వివరణ (తమిళం) 6-20 ఎస్. ఎస్. బాలనారాయణమూర్తి 7-15 వేణువు 7-45 ఎవలె 8-30 శ్రోతలకోరిన పాటలు 9-15 గ్రంథ సమీక్ష (ఆంగ్లం) 9-25 వాద్య సంగీతం 9-30 జాతీయ నాటక కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే) 10-30 [illegible]

వెంటరానన్న భార్య హత్య: భర్త ఆత్మహత్యాప్రయత్నం

పెన్నాడ గ్రామంలో సంఘటన

భీమవరం, జూలై 16: ఇక్కడికి 12 మైళ్ళదూరంలో వున్న పెన్నాడకు చెందిన వ్యవసాయదారు తడివాసుల వెంకటేశ్వర్లు (వయస్సు 120) అనే వానిని హత్యచేసి, ఆత్మహత్యా ప్రయత్నపు ఆరోపణలతో వీరవాసరం పోలీసులు అరెస్టుచేశారు. ఈ సంఘటన వివరాలు సంగ్రహంగా ఇవి:

ఈ వెంకటేశ్వర్లు తన భార్యను ప్రసవం కోసం ఇక్కడకు పాలకు మైళ్ళదూరంలో వున్న పెన్నాడకు పంపించాడు. పోమవారం రాత్రి అతను ఆ గ్రామం వెళ్లి తన భార్యను తనవెంట గ్రామానికి రమ్మన్నాడు. కాని ఆమె ఈ శుక్రవారే ప్రసవించినందున అలా రాలేనని చెప్పగా, అతను కోపగించి ఆమెను కడుపులోపొడిచి, తానుకూడా పొడుచుకున్నాడు. ఇద్దరిని వెంటనే పానిగ కవర్న మెంటు ఆసుపత్రికి చేర్చారు. వెంకటేశ్వర్లుస్థితి మెరుగు పడుతున్నది కాని అతనిభార్య నిన్నటి గాయాలవల్ల మరణించింది. పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు. (స్వ. వి.)

తాలూకా కాంగ్రెస్ కొత్త కార్యవర్గాలు

విశాఖపట్టణం జిల్లాలో

విశాఖపట్టణం, జూలై 15: విశాఖపట్టణం తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులుగా కట్టమూరి రామారావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

తోడేరపల్లి తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులుగా శ్రీ పద్మాకర్ గోపాల ధూపతి దేవవర్మ పోటీ లేకుండా ఎన్నికైనారు.

పాయకరపుపేట కాంగ్రెస్ అధ్యక్షులుగా శ్రీ అప్పారావు ఎన్నికైనారు.

పాలేటి తాలూకా కాంగ్రెస్ సంఘానికి కింతిపాలు కార్యవర్గ సభ్యులుగా నియమితులైనారు. శ్రీయుతులు వడ్డి విశ్వనాథరావు, రఘుమణి పాణిగ్రాహి, సూరిన చంద్రయ్యనాయుడు, చూడమణి పాదరి, జంగా భీమయ్య, మల్లా వెంకటరమణ, కొట్టి విశ్వనాథం టి. కృష్ణదేవరాయలు, పి. మల్లికార్జునరావుదొర పెడలం సీతారామయ్య రెడ్డి, పేట మల్లారావు, బుద్ధవరపు కాశి, పెంకయమ్మారావు ప్రేమానంద పాణిగ్రాహి, ధూడేడు చంద్రమణిరెడ్డి, మడిపి రామారావు, గొనప జగన్నాయకులు, పంచరపు అప్పన్న, జనార్దన దొరై, జి. రామకృష్ణ, మల్లా అప్పలస్వామి, పాండవ జగన్నాయకులుగార్లు.

యార్లగడ్డ రామనాథ బాబు మృతికి సంతాపం

పొన్నూరు, జూలై 14: కారంచేడు వాస్తవ్యులు శ్రీ యార్లగడ్డ రామనాథ బాబు మరణానికి విచారాన్ని స్థానిక సంస్కృత కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులు సమావేశమై సంతాప తీర్మానంచేశారు. ఈరోజు పాఠశాలకు సూచనీ వేశారు.

విడుదలల పి. డి. ఎస్. కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతాపసభ జరిపారు. శ్రీ రామనాథ బాబు శ్రీకాకుళం, విశాఖపట్టణం గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో చేసిన విద్యాదానాలను ప్రశంసించారు.

పభకు శ్రీ పామర్తి పాటి బుచ్చిబాబునాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ గోగినేని శ్రీమన్నారాయణ ప్రారంభించారు. ఈరోజు కళాశాలకు సూచనీ వేశారు.

కాపట్ల వ్యవసాయకళాశాల విద్యార్థి సంఘంవారు ప్రిన్సిపాల్ వి. రామారావు అధ్యక్షతన సూచనీ వేశారు. డాక్టర్ అప్పలనాయుడు ప్రభృతులు శ్రీ రామనాథబాబు సదాస్మృతిని గురించి ప్రసంగించారు.

పీరాల ఖాదీగ్రామోద్యోగ కమీషన్ ఉత్పత్తికేంద్ర కార్యాలయంలో కూడా [illegible]

పంజాబీ సుబా వ్యతిరేక సప్తాహం

కాంగ్రెసుసంఘాల సంయుక్త సమావేశ తీర్మానం

చండీగఢ్, జూలై 18:—జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షు, ప్రధాన కార్యదర్శులు, పంజాబు కాంగ్రెసు కాపక సభ్యులు సంయుక్తంగా సమావేశమై పంజాబీ సుబాకు వ్యతిరేకంగా జూలై 22 నుండి ఆగస్టు 2 వరకు సప్తాహం జరుప నిశ్చయించారు.

పంజాబీ సుబాను కోరుతున్న మతాధిపతుల కారికను ఖండిస్తూ ఈ సమావేశం తీర్మానించింది. ఇదివరకే విభజింపబడిన పంజాబు, రాష్ట్రాన్ని మరలా విభజిస్తే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కెబ్బతిని హిందువులు నిస్సహాయులు కావలసిందేనని సూచించి తీర్మానంలో పేర్కొన్నారు.

పంజాబీ సుబా ఉద్యమానికై పవిత్ర మైన నిస్సహాయులను ఉపయోగించవద్దని, జాతీయ విరుద్ధమైన ఈ పంజాబీ సుబా ఉద్యమాన్ని ఎదుర్కొనలేకపోతే జాతీయవాదులందరినీ ఈ తీర్మానంలో కోరారు.

పంజాబ్ మంత్రులపై నేరారోపణలు

కాంగ్రెసు నుండి వడిపోయిన వారి ప్రయత్నం

చండీఘర్, జూలై 17: "కాంగ్రెసు నుండి విడివచ్చిన సభ్యులు కొంతమంది పంజాబుమంత్రులపై 'నేరారోపణలు' తయారుచేస్తున్నారు అని శ్రీ ప్రబోధ చంద్ర నేడు పత్రికా విలేఖరులకు చెప్పారు. శ్రీ ప్రబోధచంద్ర విడివచ్చిన కాంగ్రెసు నాయకుడు. విశాల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నియమించే సంఘానికి ఈ నేరారోపణ పత్రం అందజేయబడుతుందని శ్రీ ప్రబోధ చంద్ర అన్నారు.

పంజాబ్ గవర్నర్ శ్రీ గాడ్గిల్ అధ్యక్షతన ఏర్పడిన 26 మంది సభ్యులగల భాషాసంఘంకు భాషాపరమైన పరిష్కారాన్ని వదలవలసిన శ్రీ చంద్ర చెప్పారు.

కైలాస్, మానసరోవర్ లకు భారత యాత్రికులు

అల్మోరా, జూలై 18:—పశ్చిమ టిబెట్‌లోని కైలాస్, మానసరోవర్ లకు జయలుదేరిన భారత్ యాత్రికుల జట్టు కాశేశ్వర్ చేరింది. కాశేశ్వర్ ఇక్కడికి 56 మైళ్ళు. 5 నుండి గల ఇందులో జట్టు తీ జట్టుకు కాశేశ్వర్ వద్ద కలుసుకుంటుంది. కాశేశ్వర్ కు కాశేశ్వర్ 14 మైళ్ళు.

పశ్చిమ టిబెట్‌లోని కైలాస్, మానసరోవర్ లకు సంబంధించి "ఫిక్షన్" కథను గురించి ఒక యాత్రికుడు మరుక్షణంగా తిరిగి వచ్చినట్లు ఉత్తరప్రదేశ్-టిబెట్ సరిహద్దు వార్తలు తెల్పుతున్నాయి.

500 చైనీయుల విడుదల

తాయ్ ప్రధాని ఉత్తర్వు

బాంగ్‌కాక్, జూలై 18: తాయ్ చట్టాలు ఉల్లంఘించినందుకు గత కొద్ది సంవత్సరాలుగా నిర్బంధంలో ఉన్న సుమారు 500 మంది చైనీయులను స్వదేశానికి పంపివేయవలసిందిగా ప్రధానమంత్రి శ్రీ సర్ తనాట్ [illegible]

కాంగ్రెస్ సంఘాలు

అనంతపురం జిల్లా

ఉరవకొండ తాలూకా కాంగ్రెసు సంఘానికి శ్రీ కొండపల్లి వెంకటరమణప్ప అధ్యక్షులుగానూ, శ్రీయుతులు పి. బిరూపాక్షి రెడ్డి, రామాటి కొండయ్యగార్లు ఉపాధ్యక్షులుగానూ, శ్రీ యం. సి. పద్మసింహులు ప్రధాన కార్యదర్శిగానూ, శ్రీయుతులు ఎస్. మునిరాజు, కురువాటి కోనన్నగార్లు సంయుక్త కార్యదర్శులుగానూ ఎన్నికైనారు. శ్రీయుతులు పండా నారాయణప్ప, అక్కల నాగన్నయ్య, యస్. అంజనేయులు, బంగారురామిరెడ్డి, కుద్దపల్ల పాపన్న, చిట్టా వెంకటస్వామి, పి. సి. సుగ్గప్ప, కిరుండారెడ్డి, దుల్లరెడ్డి, వెంకలపాటి పక్కీరప్ప, పేరిగొండతిప్పు, లింగగన్న గౌడు, కె. మి పన్నూరప్ప, అలీ. బసన్న గౌడుగార్లు ఎన్నికైనారు. శ్రీయుతులు జి. మీరాసాహెబ్‌సాబు, మాణిక్యం సుంకప్ప, జా. ఓబలేసప్ప గార్లు-ఆప్షన్ చేసుకోబడారు.

పురకొండ పట్టణ కాంగ్రెసు సంఘం అధ్యక్షులుగా శ్రీ యల్. యం. సంజీవప్ప, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు జి. యిరాహాబు, కరూరు ఎర్రప్ప, సి. యట్టిపీరూస్వారప్ప ప్రధాన కార్యదర్శిగా శ్రీ సి. పుల్లా బొజ్జన్న, సంయుక్త కార్యదర్శులుగా శ్రీయుతులు వి. నారాయణప్ప సి. కట్లు. కోశాధిపతిగా బది హుసేన్ సాబుగార్లు ఎన్నికైనారు. 14 మందితో కార్యవర్గం ఏర్పడింది.

కదిరి తాలూకా కాంగ్రెసు సంఘం అధ్యక్షులుగా శ్రీ కె. రామచంద్రారెడ్డి ఉపాధ్యక్షులుగా శ్రీ కె. గోవిందరాజులునాయుడు, కార్యదర్శిగా శ్రీ జి. శేషయ్య, సహాయ కార్యదర్శులుగా శ్రీ వి. వి. హనుమంతరెడ్డి, శ్రీ పేపూరి శుబ్బరామములెట్టి ఎన్నికైనారు.

గుడివాడ - ఏలూరు

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు తాలూకా కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ పడ్డ పట్ల సింహాద్రి అప్పారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ సంకోజుపల్లి చిన్నయ్య, కార్యదర్శిగా శ్రీ ఉంచి సేని బలరామయ్య, శ్రీయుతులు కందుకూరి సత్యనారాయణ, లేళ్ళపల్లి వెంకట గంగరాజు, పులి సత్యనారాయణ, సూలు సుందరరామయ్యగార్లు సభ్యులుగా ఎన్నికైనారు.

గుడివాడ పట్టణ కాంగ్రెసు సంఘానికి కింది కార్యవర్గాన్ని అధ్యక్షులు శ్రీ కటూరి సత్య నారాయణరావు ఏర్పాటుచేశారు. శ్రీయుతులు వి. వి. ఆదినారాయణ, ఎస్. వి. యస్. ప్రసాదరావు (ఉపాధ్యక్షులు) సి. ఆర్. దాసు (కార్యదర్శి) సి. హెచ్. జగన్నాథరావు (సహాయ కార్యదర్శి) యస్. రామారావు, యం. వి. యస్. ప్రభాకరం, వి. పటంబరావు, జి. బసవశాస్త్రి, కె. వి. భూషణరావు, జి. యస్. ఆర్. అంజనేయులు, వి. వెంకటేశ్వరరావు, రంగారావు అప్పల్ రజాక్ కె. ప్రసాదరావు, శ్రీమతి మునుమూరి కర్తూరిదేవిగార్లు సభ్యులు.

ప్రయాణికుల, రవాణాదారుల సంఘం

రాజమండ్రి, జూలై 16: తూర్పు గోదావరిజిల్లా సమావేశం కర్నల్ డి. యస్. ర

నానావతి కేసు: సుప్రీంకోర్టు విచారణ

గవర్నర్ ఉత్తర్వుపై వాదోపవాదాలు

న్యూఢిల్లీ, జూలై 18: కమాండర్ నానావతికి విధించిన జీవిత ఖైదును మహారాష్ట్ర (వెనుకటి బొంబాయి) గవర్నరు నిలిపివేశారనీ, అతనిపై తాత్కాలికంగా అప్పటికిక్షమలేదనీ మహారాష్ట్ర అడ్వొకేట్ జనరల్ శ్రీ హెచ్. యం. శీర్వాయ్ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనానికి (కాన్‌స్టిట్యూషన్ బెంచ్) నివేదించారు. కాబట్టి సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం శిక్ష అనుభవించటానికి ఆయన ఒప్పుకోవాలని లేదన్నారు.

తనకు విధించిన శిక్షపై అప్పీలు చేసుకోటానికి ప్రత్యేకఅనుమతికోసం పెట్టుకున్న అర్జీని విచారించేముందు వాది, (నానావతి) శిక్ష అనుభవించటానికి ఒప్పుకోవాలన్న సుప్రీంకోర్టు నిబంధన ఈ అభియోగంలో వర్తించదని శ్రీ శీర్వాయ్ అన్నారు.

బొంబాయి వ్యాపారస్తుడైన ప్రేమ్ భగవాన్‌దాస్ ఆహుజాను హత్యచేశాడనే ఆరోపణపై కమాండర్ నానావతికి బొంబాయి హైకోర్టు జీవితఖైదు విధించిఉన్న సంగతివిదితమే. హైకోర్టు ఉత్తరువుపై అప్పీలుచేసుకోవటానికి ప్రత్యేకఅనుమతికోసం ఆయన పెట్టుకున్న అర్జీవిచారణలో ఉండగా గవర్నర్ ఉత్తరువు ఎంతవరకు సక్రమము అనే అంశాన్ని గురించి సుప్రీంకోర్టు డివిజన్ బెంచి ముందే ప్రస్తావించింది.

ఈ ఉదయం విచారణ ప్రారంభమైనప్పుడు ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా వాదితరపు న్యాయవాది శ్రీ దాదాచంద్ జీనిఉద్దేశించి నానావతి గనుక ఈకోర్టు నిబంధనను శిరసావహించ గోరేటట్లయితే ఉత్తరువును గవర్నరుచేత రద్దుచేయించుకొని శిక్షను అనుభవించటానికి ఒప్పుకోవాలి అన్నారు.

వారిని నానావతం అధీనంలోనే ఉంటూ ఉండటానికి అనుమతిస్తూ గవర్నరు ఉత్తరువు చేశారనీ అతనిపై ఈ ఉత్తరువును అమలు జరుపలేదనీ ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. సుప్రీం కోర్టు నిబంధనను ఆయన శిరసావహించ దలిస్తే, గవర్నర్ ఉత్తరువును రద్దు చేయించి శిక్ష అనుభవించటానికి సిద్ధం కావటం సులభమనీ, అప్పుడు ఆయన అర్జీని కోరువిచారించే వీలుంటుం[illegible]

దనీ శ్రీ సిన్హా చెప్పారు.

"ఆయన ఉత్తరువును రద్దు చేయించటంలో ఉన్న చిక్కు ఏమిటంటే?" అని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు.

దీనికి దాదాచంద్ జీ సమాధానం ఇస్తూ సుప్రీంకోర్టు నిబంధనలతో దానికి ఎలాంటి విప్రతిపత్తి గానీ లేనందువల్ల ఆ ఉత్తరువును రద్దు చేయించవలసిన అవసరం లేదన్నారు.

న్యాయమూర్తి గజేంద్రగడ్కర్: కోర్టు నిబంధనలను శిరసావహించటానికి వాది సిద్ధంగానే ఉన్నాడు కాని, అతనికి స్వేచ్ఛ లేనందువల్ల అట్లాచేయలేక పోయాడని డివిజన్ బెంచియందు నానావతి న్యాయవాది శ్రీ ఏ. యస్. ఆర్. చారి వాదించారు. అందుకనే తాను సుప్రీంకోర్టు నిబంధనలను శిరసావహించటానికి సిద్ధంగా ఉన్నానని చెప్పి ఆ ఉత్తరువు రద్దు చేయించవచ్చునని ప్రధానమూర్తిగారు సూచించారు. "సుప్రీంకోర్టు నిబంధనలను శిరసావహించదలచానని గవర్నర్‌కు చెప్పేటట్లయితే దానికి గవర్నరుఅడ్డుకాడు."

శ్రీ దాదాచంద్ జీ: శిక్షనుంచి మినహాయింపుకోసం మొదట్లో దరఖాస్తుదాఖలు చేసినప్పుడు తన కక్షిదారుకు స్వేచ్ఛ లేనటు శ్రీ చారి చెప్పివున్నారు.

అయితే బొంబాయి హైకోర్టు ఫుల్ బెంచితీర్పుప్రతి అందినతరువాత వారు తమ వాదాన్ని మార్చుచేసుకున్నారు.

న్యాయమూర్తి కపూర్: శిక్ష ఒకటి అమలులో ఉందా?

న్యాయవాది: ఫుల్ బెంచి తీర్పు ప్రకారం శిక్ష ఏదీ అమల్లో లేదు.

శిక్షఒకటి అమల్లోఉండాలని సుప్రీంకోర్టు పేర్కొంటున్నదనీ, ఈ అభియోగంలో గవర్నర్ ఉత్తరువువల్ల ఆ శిక్ష నిలిపివేయబడటంవల్ల అలాటిదేదీ ఇప్పుడు లేదనీ శ్రీ శీర్వాయ్ వాదించారు.

దీనిపై ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ మహారాష్ట్ర అడ్వొకేట్ జనరల్, యూనియన్ ప్రభుత్వ అడ్వకేట్ జనరల్‌ల వైఖరి ఒక విధంగా ఉన్నందువల్ల, ఈ విషయంలో ప్రతివాదాలుగూడా ఏమిటో ఈ కోర్టు విన దలచుకున్నదన్నారు. వాది శిక్ష అనుభవించటానికి [illegible] లేనట్లు అడ్వకేట్ జనరల్స్ ఉభయులు సూచించారు.

నేటి ఉదయం నానావతి అభియోగం విచారణకు వచ్చినప్పుడు కోర్టుహాలు యావత్తూ జనంతో క్రిక్కిరిసిపోయింది.

ఫలహారాల అనంతరం విచారణ మళ్లీ ప్రారంభమైనప్పుడు న్యాయమూర్తి శ్రీ సుబ్బారావు, శ్రీ శీర్వాయ్‌ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన వాదం కొంత చిక్కుగా ఉన్నదనీ, గవర్నర్ ఉత్తరువు గనుక సక్రమమే అయితే సుప్రీంకోర్టు నిబంధన రానే రాదనీ ఆ వాదం స్ఫురింపజేస్తున్నదన్నారు. అది విధిగా అట్లా ఉండవలసిన అవసరం లేదంటూ, ప్రస్తుత అభియోగంలో నేరస్థుడుగా నిర్ణయించటము, శిక్ష విధించటము రెండూ ఉన్నందువల్ల వాదికి అప్పీలు చేసుకునే హక్కు లేదన్నారు. ఆ అప్పీలును విచారించటము, విచారించక పోవటము అనేది సుప్రీంకోర్టు ఇష్టాయిష్టాలను బట్టి ఉంటుందని శ్రీ సుబ్బారావు చెప్పారు. నిందితుడు గవర్నర్ ఉత్తరువును కావాలని తెచ్చుకున్నారనీ, ఆ ఉత్తరువు తమను బద్ధంచేయదనీ గూడా న్యాయమూర్తి శ్రీ సుబ్బారావు విదితం చేశారు.

శ్రీశైలం ప్రాజెక్టు

శతవిధాలా ఈ ప్రణాళికలోనే: కేంద్రమంత్రి హామీ

హైదరాబాద్, జులై 19: 'శ్రీశైలం ప్రాజెక్టు తృతీయ పంచవర్ష ప్రణాళికలో శతవిధాల చేర్చగలమని అనుకుంటున్నాము' అని కేంద్రప్రభుత్వ జల విద్యుత్ శాఖ ఉపమంత్రి శ్రీ జె. సుఖ్‌లాల్ హాథీ ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

కృష్ణానదిపై మంచి అనువైన సుందరమైన స్థలములో అన్నివిధాలా లాయక్కీ అయిన శ్రీశైలం విద్యుత్ ప్రాజక్టు వస్తే ఆంధ్రకు, భారతదేశానికి మేలు రాగలదని శ్రీ హాథీ అన్నారు. రు 49 కోట్లతో నిర్మించే ఈ ప్రాజెక్టు మూడు లక్షల ఇరవై వేల కిలోవాట్ల విద్యుత్‌ను వుత్పత్తిచేయగలదు. ఆంధ్రప్రభుత్వము శ్రీశైలం ప్రాజెక్టును గూర్చి చేసిన దరఖాస్తు నివేదిక కేంద్రజల విద్యుత్ మండలి పరిశీలనలో వున్నది.

నిన్నరాత్రి కేంద్ర ఉపమంత్రి, రాష్ట్రపబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, కేంద్రజల విద్యుత్ మండలి సభ్యుడు డాక్టరు కె. యల్. రావు శ్రీశైలం వెళ్ళడానికి ఇక్కడనుండి కర్నూలు వెళ్లారు. ఇవాళ మధ్యాహ్నం శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం చేస్తే ఎలా న్నవారు చూస్తారు.

ఆంధ్రప్రభుత్వ ప్రతినిధులు వచ్చే నెల రెండవవారంలో ఢిల్లీ వెళ్లినప్పుడు శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణము విషయమై వివరాలు తెలియవలవు.

అనంతపురం జిల్లా రాజకీయ సభవాయిదా

అనంతపురం జిల్లా రాజకీయ మహాసభ ఈ నెల 28, 29 తేదీలలో జరుగునని ప్రకటించిన బడింగ. కాని సభాప్రారంభకులైన శ్రీ సంజీవ రెడ్డి గారు కొరణాంతరములచే రాజాలమని తెలిపినందున సైసభ వాయిదా లేయబడింది. మరల నెప్పుడు సమావేశ మగునది నిర్ణయం కాలేదు.

నేపాల్ సరిహద్దునుంచి

ఈనెలలోగా చైనా దళాలతరలింపు

కొయిరాలాకుచౌఎన్‌లైహామీ

ఖట్మాండూ, జులై 19: చైనా నేపాల్ సరిహద్దుకు 20 కిలోమీటర్ల వెనుకకు తమసైన్యాన్ని ఈ మాసాంతంలోగా తరలించగలమని ఆశిస్తున్నట్లు చైనాప్రధాని శ్రీ చౌఎన్‌లై, నేపాల్ ప్రధాని శ్రీ కొయిరాలకు తెలియపరచినట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

చైనా-నేపాల్ సరిహద్దు ఒప్పందం ప్రకారం ఈ పని ఎప్పుడో జరుగవలసిందికాని టిబెట్ విప్లవకారులను అణచివెయ్యడంకోసం ఒప్పందాన్ని ఉల్లంఘించక తప్పలేదని పెకింగ్ లోగడ చెప్పివున్నది. ఇందుకు నేపాల్ తీవ్రాతితీవ్రంగా నిరసన తెల్పగా చైనా 10 కిలోమీటర్లు వెనుకకు తన సాయుధదళాలను మళ్ళించింది. ఈ పప్పులుడకవని ఒప్పందం ప్రకారం 20 కిలోమీటర్ల వరకు పరుగు తీయాలని నేపాల్ గడ్డించింది, గర్జించింది.

క్రిందటి శుక్రవారమే చౌనుంచి కొయిరాలాకు ఒక లేఖ వచ్చింది. సరిహద్దు ఒప్పందాన్ని అతిక్రమించినట్లు చౌ ఒప్పుకోకపోయినా నేపాల్ వాంఛితానికి తలవొగ్గారు. సరిహద్దు ప్రాంతంలో తిరుగుబాటుదార్లను చీల్చి చెండాడం పూర్తిఅయిన క్షణంలోనే కొయిరాలా గీసినగీటుకు పోగలమని చౌ గట్టిగా చెప్పారు. జులై మాసాంతానికి ఆ పని పూర్తికాగలదనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారుకూడా.

ముస్తాంగ్‌లో ఒక సేవాల్ ఆఫీసర్‌ను చైనావారు చంపివేయడంపై కొయిరాలా చేసిన వాదనకు చౌ అంగీకరించలేదు. సంఘటన జరిగిన ప్రాంతం చైనా అంతర్భాగమని చౌ పునరుద్ఘాటించారు.

సరిహద్దువద్ద మొదలించిన చైనా సైన్యాలు గురించి కొంత సమాచారాన్ని శ్రీ చౌ శ్రీ కొయిరాలాకు వెల్లడిచేశారు.

పాత వేళలకు రైళ్ళ రాకపోకలు

ఆగస్టు 1 నుంచి ప్రారంభం

కాకినాడ, జులై 19: ఆగస్టు 1 నుంచి ప్రజలకు మరింత సౌకర్యంగా వున్న పాత వేళలకు రైళ్లు నడిపించడానికి దక్షిణ రైల్వే అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

మొన్న మధ్యనుమద్రాసులో రెండురోజులు జరిగిన రైల్వేల ప్రాంతీయ కన్సల్టేటివ్ సంఘ సమావేశాలలో పాల్గొనివచ్చిన శ్రీ ఎస్. ఎస్. కృష్ణాజీ నేడీవిషయాన్ని ఇక్కడ వెల్లడించారు. (స్వ. వి.)

లండన్, జులై 18: కామన్ వెల్త్ సైంటిఫిక్ కమిటీకి గత వారంలో యిక్కడ జరిగిన ఎన్నికలలో భారతదేశానికి సంబంధించిన శ్రీ ఎమ్. ఎస్. థాకరె అధ్యక్షుడుగా ఎన్నికయారు. ఈ కమిటీ రాబోయే సమావేశాన్ని భారత దేశంలో జరుపమన్న భారతప్రభుత్వపు అభ్యర్థనను ఆమోదించింది. ఈ సమావేశం బహుశః 1962 చివరిభాగం లోనో 1963 మొదటి భాగంలోనో జరుగుతుంది.

రాష్ట్రంలో కొత్త పాఠశాలలు

బొబ్బిలి తాలూకాలో

శుద్రాసు, జులై 15: కొత్తపాఠశాలలు ప్రారంభోత్సవాలు జరిగినట్లు రాష్ట్రంలోని పెక్కుప్రాంతాలనుంచి వార్తలు వచ్చాయి. సంగ్రహంగా వాని వివరాలు ఇవి:—

శ్రీకాకుళం జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ బెండి కూర్మన్న (ఎం. ఎల్. సి.) బొబ్బిలి తాలూకాలోని ఉద్దములు, చింతాడు గ్రామాలలో మాధ్యమిక పాఠశాలలకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ పెద్దింటిరామస్వామి (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షత వహించారు, శ్రీ యుతులు టి. లచ్చున్నాయుడు (బొబ్బిలి సమితి అధ్యక్షులు) గోనకన్నారావు, అన్నాబత్తుల అప్పారావు (నాప్ బ్లాకుల అధ్యక్షులు) ఉపన్యసించారు.

కొత్తపేట — ఒంగోలు

కొత్తపేట తాలూకా పుల్లేటికుర్రులో పరిషత్తుమాధ్యమిక పాఠశాలను ఈ ఏడాది నుంచి పరిషత్తు ఉన్నత పాఠశాలగా మార్చు చేశారు. ఈ మార్పుకోసం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ డి. వి. రామారావు, తొత్తరమూడి సమితి అధ్యక్షులు శ్రీ దంతులూరి వరహాలు గార్లు కృషిచేశారు.

ఒంగోలులోని కొత్తపేటలో ఆంధ్రకేసరి మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలుకు సబార్డినేట్ జడ్జి శ్రీ కె. హెచ్. భూషణరావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ గుండపల్లి ఆదినారాయణ రావు అధ్యక్షత వహించారు. కౌన్సిలర్ శ్రీ ఆదిపూడి వెంకట సుబ్బారావు స్వాగతం చెప్పారు. కమిషనర్ శ్రీ సయ్యద్ అహమ్మద్, శ్రీ లల్. సాంబయ్య, శ్రీ రమణదాస్ ప్రసంగించారు. కౌన్సిలర్ శ్రీ ఎ. డి. సుబ్బారావు అభినందనాలు చెప్పారు.

గోనెగండ్ల - ఒంటిమిట్ట

కర్నూలు జిల్లా పరిషత్తు అధ్యక్షాధ్యక్షత పత్తికొండతాలూకా గోనెగండ్ల గ్రామంలో మిడిల్ స్కూలు ప్రారంభమైంది. పెద్ద సేలటూరు, కులుమాల, పెద్ద మరవీడు, చిన్న మరవీడు, కైరనాడ, గాజులదిన్నె, ఒంటెడు దిన్నె గ్రామ వాసుల విరాళంతో ఎలిమిదవ తరగతి ప్రారంభించారు. పాఠశాలల అభివృద్ధికి శ్రీ జె. వెంకటరామి రెడ్డి అధ్యక్షులుగా, శ్రీ ఎం. రంగయ్య సెక్రటరీగా 29 మంది సభ్యులతో ఒక సంఘం ఏర్పడింది.

కడపజిల్లా ఒంటిమిట్టలో ఎస్. ఎస్. ఎల్. సి. తరగతి ప్రారంభించారు. ఇందుకు శ్రీ కె. సుబ్బారామిరెడ్డి అధ్యక్షులుగా ఒక [illegible] ఏర్పడింది.

బందరులోని మాచవరంలో వున్న సెంటుజాన్ మెరీస్ హైకండరీ స్కూలులో అయిదుపఫారం విద్యార్థినులకు కుట్టులని, న్యూరుసేత శిక్షణ తరగతులు జిల్లాకలెక్టరుపర్సనల్ అసిస్టెంటు ప్రారంభించారు. మేనేజరు శ్రీమతి జోసఫ్ రత్నం అందరికీ ఆహ్వానం చెప్పారు.

కర్నూలు-కడప మధ్య ఎక్స్‌ప్రెస్ బస్

ప్రభుత్వం అనుమతి

కర్నూలు, జులై 16: రైలు ప్రయాణీకుల సౌకర్యం కోసం, కర్నూలు-కడప పట్టణాల మధ్య ఎక్స్‌ప్రెస్ బస్సును నడిపేందుకు ఈ 10న తేదీన ప్రభుత్వం అనుమతినిచ్చింది.

ఈ జిల్లాపరిషత్తు సభ్యుడు శ్రీ పైమహానందరెడ్డి, ఆళ్లగడ్డ తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి. పుల్లారెడ్డి కార్యదర్శి శ్రీ ఆర్. వి. వేమాద్రి ప్రభుత్వానికి కృతజ్ఞత తెల్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు అదనంగా మరో రు 2 కోట్లు

కేంద్రంనుంచి సంపాదించాలని నిర్వహణ మండలి సమావేశం

హైదరాబాద్, జులై 19: నాగార్జునసాగర్ ప్రాజక్టు పని ఉధృతము తగ్గకుండా వుండాలంటే సంవత్సరానికి 9 కోట్ల రూపాయల కేటాయింపు సరిపోదని, నాగార్జునసాగర్ నిర్వహణమండలి భావించింది. తమ సంతత నిధులనుండి కేటాయించటమేగాక మరో రెండుకోట్ల కేంద్రంనుండి సంపాదించటం అవసరమనికూడా మండలి అభిప్రాయపడుతున్నది.

నిన్న ఇక్కడ జరిగిన మండలి సమావేశమునకు ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో మండలి డాము, కాలవల నిర్మాణం, బడ్జెటును పరిశీలించారు.

సీమెంటు సరఫరా విషయమై పరిశీలించి మార్చల సీమెంటు కర్మాగారం విస్తరణ కార్యక్రమం పూర్తికానందున హెచ్చు ధరకు ఇతర తా సీమెంటును కొనవలసి వస్తోందని చెప్పి ఆ విషయాన్ని భారతి ప్రభుత్వము దృష్టికి తీసుకొని వచ్చారు.

కాల్వల నిర్మాణమునకు వెంటనే 80 లక్షల రూపాయల విలువగల యంత్రాలను ఖరీదు చేయవలసి వుంటుందని ఈ సంవర్షమున ప్రధాన ఇంజనీరు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని బోర్డుకు తెలియజేయబడింది.

సిబ్బంది విషయంలో అప్పర్ డివిజన్ గుమాస్తాలు కొరతగా వున్నారని తెలుసుకొని బోర్డు కొంతమంది గుమాస్తాలను వెంటనే కేటాయించవలసిందిగా పబ్లిక్ సర్వీసు కమిషన్‌ను కోరారు.

నాగార్జునసాగర్ డాము క్రింద మునిగిపోయే కుడివైపు నాలుగు గ్రామాలు ఎడమవైపు 14 గ్రామాల పునరావాసమునకు కుడివైపున కండ్లగుంటపద్ద, ఎడమవైపు అడివిదేవరపల్లి వద్ద పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. కలసవచ్చే వారికి ఇచ్చే నిమిత్తము ఈ రెండు కేంద్రాలలో 2500 యకరాల చొప్పున అడవిని కొట్టివేసి గ్రామ కంతములను నిర్ణయించారు. రోడ్లు, బావులనిర్మాణం జరుగుతోంది. కుడివైపు గ్రామాలవారు చాలావరకు కొత్తస్థలం చేరుకున్నారు. ఎడమవైపు వారు మెల్లిగా చేరుకుంటున్నారు. ప్రభుత్వమువారి కొత్తవుత్తర్వు ననుసరించి కొన్నిచరతులకు లోబడి ఒక్కొక్క కుటుంబానికి పదిసెంట్లని వేశిన స్థలం అయిదుయకరాల వ్యవసాయ భూమి ఇస్తారు. ఇంతేగాక గృహనిర్మాణమునకుగాను రు 800 లు విరాళం ఇస్తారు. అడవి దేవరపల్లిలో వంద అయిదు యకరాల ప్లాటును ఇవ్వటం పూర్తిఅయి వానిలో కొన్నింటిలో సాగు కూడా ప్రారంభమైంది.

అనధికార సంస్థ భారత సేవక్ సమాజం వారికి కంట్రాక్టు ఇచ్చే విషయంలో లోగడచేసిన తీర్మానమును మండలి పునర్ధృవీకరించింది. ఎడమ కాలవవైపున 25 లక్షలరూపాయల పనిని సమాజానికి అప్పగించారు. వారు పనిని సంతృప్తికరముగా చేస్తున్నారు. పని అయిపోయినతరువాత తిరిగి ఇచ్చేపద్ధతిన సమాజమువారు రు 8 లక్షలు అధిరావతు కూడా కట్టారు.

తాత్కాలిక సిబ్బందికి ఇంక్రిమెంటు ప్రతిపాదనలనుకూడా మండలి ఆమోదించింది.

యాత్రికుల సౌకర్యార్థము గోదావరిపై సంస్థ బస్సు సర్వీసును ఎడమవైపు డామ్‌పనులనుండి కుడివైపున నాగార్జున కొండవరకు పొడిగించారు. ఇంతేగాక స్థానికముగా తిరిగేందుకు ఒక బస్సును అక్కడ నిల్వవుంచారు.

వెంటాడిన అద్భుతం

న్యూయార్కు, జులై 19: గ్లాస్గోలో (బ్రిటన్) పీచు. త్రాళ్ళు, నార వగయిరా అమ్మే వర్తకుడు ఒకతను విదేశీక్రితం చనిపోయాడు. అతను దమ్మిడీకూడా మిగల్చలేదనే బంధువులు అభిప్రాయపడ్డారు. కాని అతని పరువు క్రింద చూస్తే 90 వేల పౌనులుగల ఒక డబ్బు కనుపించింది. దాని పైంటనే ఒకవీలునామాకూడావున్నది. అందులో తన మేనల్లుడు ఒకతనికి ఈ డబ్బులో అధికభాగం చెందాలని వ్రాశాడు.

ఆ మేనల్లుడికోసం అమెరికన్, స్కాటిష్, బ్యాంకర్లు విదేశాల్లో పాటు గాలించి చివరకు కనుక్కోగలిగారు. అతనిపేరు జేమ్ డోబిన్స్ వయస్సు 51 సంవత్సరాలు పట్టభద్రుడు మాజీ సైనికుడు ప్రస్తుతం ఇక్కడకు కొంచెం దూరంలోవున్న పిచ్చివాళ్లి ఆస్పత్రిలో పోర్టరుగా పనిచేస్తున్నాడు.

"మీ మేనమామ నీకోసం ఎంతడబ్బు నిలవేశాడో తెలుసా?" అంటూ చెప్పగానే "ఓస్! ఇందులో పెద్ద సంబరపడాల్సిందేముంది!" అని బదులు చెప్పాడు.

నాగార్జునసాగర్ భూముల విమాన సర్వే

హైదరాబాద్, జులై 19: నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద ముసేరు కట్టలేరు మధ్యగల 2 లక్షల 75 వేల ఎకరాలభూమిని విమానంలో సర్వే చేయటం పూర్తిఅయినట్లు ఈ ప్రాజెక్టు నివేదికనుబట్టి తెలుస్తున్నది.

పంజాబ్ భాషాసమస్య పరిష్కారానికి కొత్త పథకం

ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ వివరణ

చాండీగఢ్, జులై 18: ద్విభాషా రాష్ట్రమయిన పంజాబ్‌ను తూర్పు, పశ్చిమ ప్రాంతాలుగా తిరిగి నామకరణం చేయాలని ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ సూచించారు. విలేఖరులతో మాట్లాడుతూ తమ క్రొత్త పథకం భాషాసమస్యకు పరిష్కారం కాగలదని, ప్రయివేటు పాఠశాలలకు దీనినుంచి మినహాయింపు ఇవ్వవలసి వుంటుందని చెప్పారు. దీనికి తాము ఐక్యతా పథకం అని పేరుపెట్టామన్నారు. ప్రధాని శ్రీ నెహ్రూకు, హోం మంత్రికి, ఈ విషయం విశద పరచామన్నారు.

కాంగ్రెసు శాసనసభ్యులతోను, మంత్రులతోను, రాష్ట్ర కాంగ్రెసు సభ్యులతోను కూడా శ్రీ కైరాన్ దీన్నిగురించి చర్చలు సాగిస్తున్నారు.

ఈ పథకం ప్రకారం రెండు ప్రాంతాలలోను ప్రాథమిక దశలో విద్యాబోధన ప్రాంతీయ భాషల్లోనే జరుగుతుంది. రెండోభాష నేర్చుకోవలసిందిగా పత్తిడి ఏమీ వుండదు. ప్రభుత్వోద్యోగాలు చేయాలనుకునేవారు రెండుభాషలు తెలుసుకుని తీరాలి.

ఇంకొక దొంగనోటు ముద్రణ కేసు

8 లక్షల విలువచేసే నోటును ముద్రించినటు పోలీసుల అంచెనా

నాగపట్టణం, జులై 18: కొట్టాయం వాస్తవ్యుడు కె. ఆర్, అంథోని జులై 16న అరెస్టు చేసి ఇంకొక 100 రూపాయల దొంగనోట్ల ముద్రణకేసును పోలీసులు కనుక్కున్నారు. కోయంబత్తూర్ దొంగనోట్లముద్రణకేసుకై అంథోనీనిపోలీసులు నేలంక్కని గ్రామంలో అరెస్టు చేశారు.

1954 నుండి ఎర్నాకులం, కొచ్చిన్‌లలో రు 100ల దొంగనోట్ల ముద్రణ సాగుతున్నదని, 8 లక్షల విలువచేసే 100 రూపాయల నోట్లు ముద్రింపబడినవని పోలీసులు పెబుతున్నారు. ఈ కేసులో ఇద్దరు లారీబ్రోకర్లు, నాగపట్టణంలోని ఒకఎసుమతి-దినుమతులువ్యాపారస్థుని పోలీసులు అరెస్టు చేశారు.

Announcing

ఏజంటు కావలెను

దిగుమతి అయిన చేతిగడియారములు, టేబిలుగడియారములకు ఆర్డర్లు ప్రచారం చేయుటకు కావలెను. కమిషను హెచ్చింపబడినది. వివరములకు వెంటనే వ్రాయండి.

VIJAYA RAJAN WATCH CO
P.B. No: 3068, Bombay-3

ఏజంట్లు కావలెను

ఆర్డరు జీయమైన డిజైనులోగల మా ఆఫ్‌సెట్ కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచిక మిషను. వివరాలకు 25వ॥ పైస్టాంపుతో వ్రాయండి.

Ajanta Art Calendar Mfg. Co.,
P. B. No. 255, MADRAS-1.

డాక్టర్ డిగ్రీ పొందండి!

ఇంటిలో తీరికగా కూర్చొని వుండేప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొంది ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Indian Homoeopathic College,
(AM) Jullunder City.

విషపు కోతగాయములకు

జామ్-బక్ తో త్వరితంగా మానును

కోరలు, పిడుగుల, కరచ కాటులకు, త్వరితంగా ఉపశమనం . . . కాళ్ల వాపులు, వ్రణములు, కాలిన పుండ్లు, విషగాయములను దూరిగా మానును . . . కం గట్టిని నిర్మాణించును. ఏకాధ కైనను జామ్-బక్ వాడ వచ్చును. ఇది చర్మవాపులకు నానావిధ మూలికా ఔషధము. దీనిలో జంతు క్రొవ్వులు, నూనెలు లేవని గ్యారంటీ చేయబడినది.

ఇది చర్మవ్యాధి నివారణకు చర్మసౌందర్యమునకు ఒక్కటే—జామ్-బక్, జగలగా లేని ఔషధ క్రీమును వాడి చూడండి.

Zam-Buk

జామ్-బక్ మూలికా బామ్ మరియు ఔషధ క్రీమ్

ఇవి మందుల వ్యాపారి లందరివద్దను దొరుకును పి. ఇ. పుర్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి

పోల్ ఏజంట్లు: దాదా & కంపెనీ, 86, సైదప్పనాయకన్ వీధి, మద్రాసు-3.

ఉంపుడుగత్తెలకోసం తగాదాలో హత్యానేరం

ముద్దాయికి మరణశిక్ష

రాజమండ్రి, జులై 17: తూర్పు గోదావరిజిల్లా సెషన్సు జడ్జీ శ్రీ నందగిరి వెంకట్రావు పంతులు, గతమార్చి నెలలో రాజమండ్రిలో జరిగిన గోపాలన్ హత్యానేర విచారణకేసులో నిన్నటి రోజున తీర్పుయిస్తూ - ముద్దాయి శ్రీ సంపాని పీరన్నకు ఉరిశిక్ష విధించారు.

ఈ కేసులో తీర్పువినుటకు చాలమంది పట్టణ ప్రజలు ముందుగావచ్చి కోర్టుహాలు గాలరీఅంతా నిండి కూర్చున్నారు.

నేరారోపకుల కథనం ప్రకారం మార్చి 20 రాత్రి, ఎ. గోపాలన్ కడియాల సూర్యారావు. పిల్లి వెంకటేశ్వర్లుగారలు ముద్దాయి పీరన్న యింటికివెళ్ళి అక్కడ యిద్దరు వ్యభిచారస్త్రీలను చూచి, ఒకరు కావాలని కోరారు. ముద్దాయి పీరన్న ఉగ్రదికుడే లేనవడ్డగల బాకుతో సూర్యారావును కొట్టాడు. సూర్యారావు వెంకటేశ్వర్లుగారలు సహాయమునకు కేకలిడుతూ బయటకు పరుగెత్తారు. ముద్దాయికూడా సహాయానికి కేకలెట్టగా గద్దాడ అప్పారావు [illegible] తో వచ్చాడు. సూర్యారావు వెంకటేశ్వర్లుగార్లూ అప్పారావు కొట్టుకుంటూ వుండగా-ముద్దాయి పారిపోయి తుపాకీ తెచ్చి పేల్చాడు. తత్ఫలితంగా గోపాలన్ చనిపోయాడు.

నిందితుని తరఫు వాదనలో ముద్దాయి తన రక్షణార్థము వచ్చిన అప్పారావుతో యిద్దరు కలబడి పోట్లాడుతూ వుండటం చూచి అతనిని కాపాడుటలో కలగజేసుకున్న అదనులో, ఎవరో తుపాకీ వుపయోగించి వుంటారనీ, ఆ నేరము తాను చేయలేదనీ తెల్పాడు.

న్యాయాధిపతివద్ద ముద్దాయి పీనలు కోడు 324, 302 సెక్షనుల క్రింద నేరారోపణ చేయబడివున్నాడు. న్యాయాధిపతి 324 సెక్షను క్రింద నేరములో ముద్దాయిని విడుదల చేస్తూ-302 సెక్షను దాఖలా నేరములో నిందితుడుగా నిర్ణయిస్తూ ఉరిశిక్ష విధించారు.

నేరారోపకుల తరఫున ప్రభుత్వ న్యాయవాది కల్లూరి ఎల్లారెడ్డి, ముద్దాయి తరఫున జి. ఎస్. కృష్ణ, టి. పాండురంగారావుగార్లు వాదించారు.

నేపాల్ రాజధానిలో ఆత్మహత్యలు

ఇద్దరు ఆత్మహత్య

[illegible]

టాటావారి 5 0 1 బార్ సబ్బు

పశిబిడ్డలు గ్లాక్సోవల్ల బాగా పెరుగుదురు

గ్లాక్సో, దసుపాటులేని పశిబిడ్డలకు సంపూర్ణ పాలు-ఆహారము అది శుద్ధమైనది, సులభంగా జీర్ణమగునది మరియు బలంగాను ఆరోగ్యవంతంగాను పెరుగుటకు శిశువులకు కావలసిన ఐరన్, విటమిన్ డి, అదనంగా కలిగియున్నది.

గ్లాక్సో బేబీ పుస్తకము ఉచితప్రతికోసం, 50 న.పై. తపాలా బిళ్లలను (తపాలా బిళ్లల విలువకు సమానం) గ్లాక్సో, బాక్స్ నెం. 1, మద్రాస్-2. ఈ చిరునామాకు పంపండి.

Glaxo

పౌరెస్సు-బాల్య శిశ పెరుగు మూడవ మెట్టు, ఇది పాలుద్రాగే బిడ్డలు శిశ పోశ పాలు ద్రాగే బిడ్డలు సరిపడ్డ అందరికీ, పాలతో పాటు పౌరెస్సు అత్యుత్తమ ఆహారము కావలెను. (ఉచిత పౌరెస్సు కరపత్రము కోసం 15 న.పై. తపాలా బిళ్లలను, తపాలా బిళ్లల విలువకు సమానం, గ్లాక్సో, పై చిరునామాకు పంపండి.

గ్లాక్సో లేబొరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి . కలకత్తా . మద్రాస్ . న్యూఢిల్లీ . గౌహతి . విజయవాడ . త్రివేండ్రం

రోజల్లా హాయిగానుండుటకు

హిమాలయా బుకే

టాల్‌కమ్ పౌడర్

పట్టువంటి పెక్కని హిమాలయా బుకే టాల్‌కమ్ పౌడర్, స్నానానంతరం మీ శరీరమంతా రుద్దుకోండి, అది చెమటను హరించి వివేచించే పరిమళము గలిగించును, చాలా తక్కువ తక్కువ కూడాను! అది కుటుంబమంతటికీ అందరికీ దివ్యమైన టాల్‌కమ్.

గమనించండి

కార్వరినామ సం॥ ఆషాఢ బ॥ ద్వాదశి బుధవారం జూలై 20, 1960 సూర్యోదయం 5-20 బుధవారం బుధ: ద్వాదశి ఘ. 8-10 రోహిణి ఘ॥ 7-55, పర్వదినం వ. 2-5 ల 3-51 బుధ.

ఆ॥ త్రయోదశి జూలై 21 గురువారం గురు: త్రయోదశి ఘ॥ 7-11 సూర్యరథ సా. పర్వదినం 7-40 ల 8-25 లరం.



ఆంధ్రపత్రిక

ఖరులేయని యిసుమంతైన కదపర యుత్రియము దన మనుంబున తగు దా పాండ-ప కని కేమాయనికి
కరాయజాయు పరనుపర్యవకము. కిల్లన్ (మహాభారతము)

కార్వరినామ సం॥ ఆషాఢ బ॥ ద్వాదశి బుధవారం

అస్సాం కిల్లోలం

భాషా సమస్యపై అస్సాంలో ఉద్రేకాలు ప్రజ్వరిల్లుతూనే పొంగు మాదిరిగా సుప్తోత్థిత రూపం ధరించిన కారణం చేత ఆ రాష్ట్రం విపరీత బీభత్సానికి గురికావలసివచ్చింది. దాదాపు రెండు వారాలపాటు చెలరేగిన ఈ మహోన్మత్త కీలలో రాష్ట్ర ప్రజలు యమయాతనలు అనుభవించారు. బెంగాలీ భాష మాట్లాడే అల్పసంఖ్యాక వర్గానికి జీవితభద్రతే మృగ్యమై పోయింది. సంక్షోభ పరిస్థితులను అదుపులో పెట్టడానికి పలు జోట్ల కర్ఫ్యూల మీద కర్ఫ్యూలు విధించవలసివచ్చింది; వాటిని ధిక్కరించిన వారిపై కాల్పులు జరిగినా ఫలితం కనబడనందు కారణం చేత, చివరకు తుపాకీ నలకే అప్పగించవలసి వచ్చింది. అప్పటికిగాని పరిస్థితి కొంతవరకైనా కుదుటపడినట్లు కనిపించలేదు.

అస్సాంరాష్ట్రంలో అస్సామీ భాషే అధికారభాషగా వుండాలనే సాధారణ ప్రతిపాదన ఇంత విపరీతమైన పరిణామాలకు దారితీయడం అతి విచారకరమైనవిషయం. తమ రాష్ట్రంలో అస్సామీ భాష మాట్లాడే వారు సగానికి సగంమందికూడా లేరనే అంశాన్ని అస్సామీ ప్రజలు కూడా కాదనలేరు. బీహారు వారు బెంగాలీ భాషను, ఇతర కొండప్రాంతాల భాషలకు చెందినవారు. ఇతర భాషా వర్గాలను కాదనలేనే అస్సాం ప్రభుత్వం ఇంతకాలంగా అస్సామీ భాషను అధికార భాష చేసే ప్రయత్నం తీసుకుంటూ వచ్చింది. అయితే ఈ విషయంలో ఒక నిర్ణయం జరగాలన్న ఆలోచన మాత్రం రాష్ట్రంలో జరగక పోలేదు. కమ్యూనిస్టు పార్టీ, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ మొదలైన కొన్ని రాజకీయ పక్షాలు అస్సామీ అధికారభాష కావాలనే ఆందోళనపట్ల పట్టుదల వహించి అవకాశం దొరికినప్పుడల్లా ప్రచారం చేస్తూ వచ్చినవి. తరచుగా సాగుతున్న ఈ ఆందోళన ఫలితంగా రాష్ట్ర కాంగ్రెసు పాలకులు ఒక నిర్ణయానికి రాకతప్పలేదు. బెంగాలీ మొదలైన భాషలు అల్పసంఖ్యాక వర్గాలకు కొన్ని సౌకర్యాలు కల్పిస్తూ రాష్ట్ర కాంగ్రెసు ఆమోదించిన తీర్మానంగాని, తీయాలైనప్పటికీగాని అస్సాం ప్రజలకు [illegible] అల్పసంఖ్యాకులకు [illegible] అల్లర్లలోలం [illegible] మాతృభాష వారికి అత్యంత ప్రియమైనదే కావచ్చు; దాని సమగ్ర వికాసానికి, అభ్యుదయానికి ఎంత ఆదర్శమైన కృషి అయినా చేసుకోవచ్చు. అలమాత్రం చేత ఇతర భాషలను ద్వేషించవలసిన పనిలేదు. పైగా, ఇతరభాషల అభివృద్ధికి, వికాసానికి యథాశక్తి సహాయపడవలసిన బాధ్యత ప్రతి అధికారం ఖ్యాతి భాషావర్గంమీదా వున్నది. తమ రాష్ట్రి భాగ్యోన్నతిని సాధించడంలో భాగస్వాములుగావున్న సోదర బెంగాలీలపట్ల తమకు ప్రత్యేక బాధ్యతలు వున్నవని విషయాన్ని అస్సామీ ప్రజలు గ్రహించకపోవడం అనుచితమనే చెప్పాలి. ఎవరు ఏ భాష మాట్లాడినా అందరూ భారతీయ పౌరులేనని ఇతర ప్రధాన భాషావర్గాలతో పాటు వారికి మనుగడకు, అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు పుష్కలంగా గ్రహించని సడులో ఈ భాషాద్వేషమన్నది మహా వ్యాధిలా జాతిని కృంగదీసివేస్తుందు మరువకూడదు.

మద్రాసులో తెలుగు పాఠశాలలు

మద్రాసు నగరంలో తెలుగు పాఠశాలలు మూసివేసినట్లు తనకు తెలియదని, అటువంటి దేమైనా జరిగినట్లు దాఖలాలు చూపినట్లయితే మద్రాసు ప్రభుత్వం తగుచర్య తీసుకొంటుందని ఆంధ్ర విద్యామంత్రి, శాసన సభలో చెప్పారు. కేవలం మద్రాసు మంత్రులిచ్చే సమాచారాన్ని వేదవాక్యంగా స్వీకరించి తృప్తిపడేకన్నా, ఒకసారి ఈ నగరానికి విచ్చేసి స్వయంగా విచారిస్తే తెలుగుపిల్లలు చదువుకోసం పడుతున్న అవస్థ లెటువంటివో తెలుసుకోగలరు.

మద్రాసులో తెలుగుపిల్లల చదువు సమస్య ఈనాటిది కాదు. దాదాపు ఒక దశాబ్దంగా ఆందోళన సాగుతూనే ఉన్నది. ఆంధ్ర రాష్ట్రం విడిపోయిన తర్వాత, ఏ ఆంధ్రమంత్రి మద్రాసు వచ్చినా, మద్రాసులోని తెలుగుపౌరులు తమపిల్లల విద్య కోసం పడుతున్న అవస్థలను ఏకరవు పెడుతూనే ఉన్నారు.

ఒకటో అరో తప్ప మద్రాసులో తెలుగు పాఠశాలల నేవీ నేడు లేవంటే అతిశయోక్తికాదు. అదివరలో ఉన్న కొద్ది తెలుగు పాఠశాలలు ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి విద్యామంత్రిగా ఉన్న శ్రీ అవినాశలింగంచెట్టి హయాంలోనే అంతరించి పోయాయి. పోగా అక్కడక్కడ కొన్ని పాఠశాలలోనూ గ్రామ తెలుగుసెక్షను క్లాసుకు ఒకటి అరచొప్పున ఉంచారు. తెలుగు ప్రజలు ఎక్కువగాఉన్న నగర ప్రాంతాలలో కూడా ఈ సెక్షన్లసంఖ్య మెరవలేదు. తెలుగుపిల్లలు తగినంతమంది రావడం లేదన్న నెపంతో కొన్నిచోట్ల తెలుగు సెక్షను ఎత్తివేసిన సందర్భాలున్నవి. కాబట్టి

ఆగస్టు 17 వ గారీ పవర్సు విచారణ

మాస్కో, జూలై 18: అమెరికా యు-2 గూఢచారి విమాన పైలటు ఫ్రాన్సిస్ పవర్స్ ఆగస్టు 17 వ తేదీన కేంద్ర కమ్యూనిస్టు కోర్టులో నిర్మల్ కి విచారణ జరుగుతుందని, పత్రికలు వ్రాసినట్లు 'టాస్' ప్రకటించింది. మే 1 వ తేదీన యు-2 విమానాన్ని రష్యా కాల్చి పట్టుకొన్నప్పుడు సంగతి పాఠకులకు విదితమే. ప్రాణభిక్ష కోర్కె పవర్స్ గూఢచారి కేసును జరిపినట్లు ఆరోపించబడ్డాడు.

ఆంధ్రా యూనివర్సిటీ

పై క్రియేటివ్ పనికి తో విద్యార్థుల కోర్సు

1960-61 అకాడెమిక్ సంవత్సరం లో పై క్రియేటివ్ పనికి సంబంధించి విద్యార్థుల కోర్సు జరుపబడును.

రిజిస్ట్రార్.

రెండరు నోటీసు

ఈ మిసుక పంతకము చేసిన వారిచే గాని, వారి అధికారము పొందినవారి కలకగాని ఈ మిసుక పదవారీంచినపనికి 9-8-60 తేది సాయంత్రం 5 గంటల సరకు కీలు చేయబడిన రెండర్లు తీసుకొనబడును. ఆ రెండర్లు అదే తేదీ సాయంత్రం 4-30 గంటలకు అప్పటికి హాజరైన రెండరుదారుల సమక్షము తెరవబడును. నిర్ణీత నియమాలు పాటించని రెండర్లు నిరాకరించబడును.

పని పేరు: రెక్వే స్టేషన్ రోడ్డు మార్గములో అభివృద్ధి చేసిన ప్లాట్ల ప్రకారం 39 పాయలు తగ్గకా నిర్మించుట.

ఎస్టిమేటు: రూ. 1,18,616/-

డిపాజిటు: రూ. 6,000/-

రెండరు షెడ్యూలు తగ్గకా ఆఫీసు వర్కుబీలో రూ. 1/- చెల్లించి ఆఫీసు పని చేయు వేళలలో పొందవచ్చును.

కమిషనరు,
కేపల్లి మునిసిపాలిటీ,
కేపల్లె, గుంటూరుజిల్లా.

సాంకేతిక విద్యాశాఖ

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

కాకినాడ, ఆంధ్ర పాలిటెక్నిక్‌నకు అనుబంధముగా నున్న ఇండస్ట్రియల్ స్కూలులో ప్రవేశములు:

ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడకు అనుబంధముగా నున్న ఇండస్ట్రియల్ స్కూలులో గల ఈ క్రింది క్రాఫ్ట్స్ కొరకు సర్టిఫికేటు కోర్సులలో 1960-61 వ సంవత్సరములో ప్రవేశించుటకు అర్హత గల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

కోర్సు పేరు:

1. ఆటో బాడీ బిల్డింగ్
2. అర్క్ & గ్యాస్ వెల్డింగ్
3. ఎలక్ట్రికల్ వైరింగ్
4. పేపర్ పని

కాల పరిమితి 2 ఏండ్లు.

5. కడ్డరంగము, కాలిపోటీ తయారు
6. జనరల్ మెకానిక్స్

కాల పరిమితి 3 ఏండ్లు.

అర్హతలు: III ఫారము లేక VIII స్టాండర్డు పరీక్ష కావలెను.

కలిసిన విద్యార్హతలు: తేది 1-7-60 నాటికి 14 ఏండ్లు నిండి యుండవలెను. అదేతేదీకి 21యేండ్లునిండియుండరాదు. షెడ్యూల్డు తెగలు, షెడ్యూల్డు కులములు వారికి మాదు యేండ్లున్నూ వెనుకబడిన తరగతుల వారికి ఒక యేడాదియు వయోపరిమితి పొడిగింపబడును.

ఈ క్రింద తెలియపర్చిన వివరములలో 30-7-60 తేదీనగాని లేక అంతకు ముందుగానగాని, ప్రిన్సిపాల్ ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడవారికి వ్రాసిన దరఖాస్తులు చేరునట్లు పంపవలెను.

దరఖాస్తుపాటు, 4, 7 (ఏ) మరియు 9 అయిటములకు నిదర్శనముగా తగిన సర్టిఫికేట్లు కాపీలు పంపవలెను.

1. అభ్యర్థి పూర్తి పేరు, (పెద్ద అక్షరములలో.)
2. అభ్యర్థి పోస్టల్ అడ్రసు.
3. తండ్రి/తల్లి లేక పోషకుల పేరు, అడ్రసు, ఉద్యోగము.
4. పుట్టిన తేదీ (క్రైస్తవకము ప్రకారము తేదీలలో చెప్పవలెను) వయస్సు యేండ్లు, నెలలు, (దాఖలాలు చూపవలెను.)
5. అభ్యర్థి పొందిన జిల్లా పేరు.
6. మాతృభాష.
7. (ఎ) మతము.
   (బి) అభ్యర్థి, షెడ్యూల్డు కులము, షెడ్యూల్డు తెగ మరియు వెనుకబడిన జాతులకు చెందినవారా పొందిన వారయినచో, అందుకు తగిన దాఖలాలు చూపవలెను.
8. చదువుదలచిన కోర్సు.
9. అభ్యర్థి పొందిన ఉత్తమ విద్యార్హతలు (దాఖలాలు చూపవలెను.)
10. క్రీడలలో నేర్పు.
11. అభ్యర్థి తెలుపదలచిన ఇతర విషయము.

.....

సైనేచర్.....దరఖాస్తుదారుని సంతకము.

తేదీ.....

పైన తెలిపిన వివరములన్నియు నాకు తెలిసినంత వరకు క్రమమైనవి-వాస్తవమైనవి.

స్థలం.....

తేదీ.....

తండ్రి/పోషకుడు.

డైరెక్టర్,
డిపార్టుమెంటు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాదు.

సమ్మెకాలంలో దౌర్జన్యాలకు, విద్రోహానికి పాల్పడ్డవారిపై కఠిన చర్యలు

శిక్షలు పడ్డ ఉద్యోగులకు ఉద్వాసన

రాష్ట్రాలకు కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం సూచనలు: మామూలుగా సమ్మెలో పాల్గొన్నవారిపట్ల ఔదార్యం

న్యూఢిల్లీ, జూలై 18: సమ్మెలో పాల్గొన్న కేంద్ర ఉద్యోగులపట్ల అవలంబించాల్సిన వైఖరిగురించి రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం ఒకసర్క్యులరు పంపినట్లు తెలిసింది. సమ్మెలో పాల్గొన్న మొత్తం 2½ లక్షలమందిలో కొద్దిమందుమాత్రమే పై మాత్రం "దౌర్జన్యం, విధ్వంసకచర్యలు, రెచ్చగొట్టటం, అక్రమ ప్రవర్తన నేరారోపణలు" చేసి శిక్షలు తినుకుంటారు. ఇప్పటికే శిక్షలుపడిన 250 మందిని తిరిగి చేర్చుకోరు.

ప్రభుత్వం పంపిన సర్క్యులరులో ఇప్పటికే వివిధ న్యాయస్థానాలు శిక్షలు విధించిన సందర్భంలో న్యాయరీత్యా ముందు జరుగవలసిన పనులు జరుగుతాయి. అర్డినెన్సులోని 5-వ సెక్షను (సమ్మెకు ప్రోత్సాహంఇచ్చిన నేరం) ప్రకారముగా, అర్డినెన్సుతో సంబంధంలేకుండా ఇతర చట్టాల పనులనుసరించిన్నీ, అరెస్టయినవారివిషయంలో కూడా న్యాయశాస్త్రరీత్యా జరుగవలసిన కార్యకలాపాలు అన్నీ కొనసాగుతాయి. పోతే ఇక తతిమాపారి విషయంలో మాత్రం ఆయా శాఖల అధిపతులను స్వేచ్ఛనిచ్చారు.

కేవలం సమ్మెలో పాల్గొన్న నేరానికి కాకుండా బలంగా తొలగింపబడి అరెస్టయిన వారినందరినీ తిరిగి చేర్చుకోవచ్చని, ఒకవేళ ఏ శిక్ష అయినా అవసరమయితే దానిని ఆయా శాఖల అధిపతులే విధించవచ్చనీ సర్క్యులరులో పేర్కొన్నారు. ఇతర నేరాలేవీ చేయకుండా కేవలం పనికి గైరుహాజరయి తిరిగి చేరినట్లయితే వారిపై ఎట్టి ఆరోపణలు పెయ్యవద్దని కూడా సలహా నిచ్చినట్లు తెలిసింది.

నేరసంఘం సిఫార్సుల ప్రాతిపదికపై సవరించిన క్రొత్త జీతాల స్కేళ్లత్వరలోనే ప్రకటిస్తారని భావించుకుంటున్నారు. ఈ స్కేళ్లు సమ్మె ప్రారంభానికి ముందు సూచించిన స్కేళ్లకంటె కూడా ఇంకా ఉదారంగా వుండగలవని తెలిసింది.

కేంద్ర ఉద్యోగుల సమ్మె విరమణ అనంతరం ఏర్పడిన పరిస్థితిని గురించి మంత్రివర్గ ఉపసంఘం నేటి ఉదయం పరిశీలించినట్లు తెలిసింది. అయితే వివిధ సమస్యలమీద నిర్ణయం తీసుకోవటం ప్రధాని శ్రీ నెహ్రూ 20 వ తేదీన అస్సాం పర్యటన ముగించుకు తిరిగి వచ్చేవరకు జరగదు.

ఇది ఇలా వుండగా, సమ్మె సందర్భంలో అరెస్టయిన వారి విషయంలో వ్యవహరించాల్సిన తీరుగురించి, అసలు సమ్మె విరమణకుముందే, ఆయారాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం తన స్వేచ్ఛనిచ్చింది. కేవలం సమ్మెలో పాల్గొన్నవారిపట్ల అయితే ఉదారంగా వ్యవహరించమని, (విధ్వంసక చర్యలు, ప్రయత్నాలు, వగయిరా జరిపినవారుమినహా) సూచించినట్లు తెలిసింది. పనులో తిరిగి చేరుతున్న వారి విషయంలో మాత్రం ఆయాశాఖల ప్రధానాధికారులకు తగు స్వేచ్ఛనిచ్చినట్లు, అయితే మున్ముందు తీసుకోగల క్రమశిక్షణా చర్యలకు లోబడి పనిలో చేరవలసి వుంటుందని నిబంధన వారు తెలియజేయాలని ఆదేశించినట్లు తెలిసింది. అయితే ఇది శాఖాలికంగా తొలగింపబడిన వారికి, పూర్తిగా తీసివేసిన వారికి వర్తిస్తుందో లేదో స్పష్టం చేయలేదు.

ఇప్పుడు ప్రభుత్వం ఎదుర్కొనే సమస్యలలో క్రమశిక్షణా చర్యలు తీసుకోబడిన సమ్మెదారులు, అరెస్టయిన 18 వేలమంది, ప్రభుత్వ నిబంధన సంఘాలకు గుర్తింపు కొనసాగించటం, సమ్మె ప్రారంభంలో సమ్మె జాయకులకు ప్రభుత్వం గూచించిన రాజీపడకం, మొదలైనవి వున్నాయి.

ప్రభుత్వానికి ప్రతీకారభావాలు లేవని, ఇది తమ విజయమని ప్రభుత్వం భావించటంలేదని, అయితే ఈ సమ్మె అనేది నిజంగా కేంద్రానిదని, చాలా కీడుమయిన విషయంగా ప్రభుత్వం భావిస్తోందని, నేడు జరుపబడిన ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది. సమ్మె జయప్రదమయినట్లు ప్రభుత్వం కూలిపోయి వుండేదనికూడా ప్రభుత్వం అభిప్రాయపడింది.

సమ్మె విషయంలో ప్రభుత్వం ఎంతఖండితంగా, వ్యవహరించిందో అంతగట్టిగానే కమ్యూనిస్టులు, అంతర్గత శత్రువులపట్ల వ్యవహరించాలని మరో అభిప్రాయం కూడా వినబడుతోంది. దౌర్జన్యాలు, విధ్వంసక చర్యలు పాల్గొంటిన వారిని తీవ్రంగా శిక్షించి తతిమా వారిని ఉదారంగా చూడాలని కొందరి అభిప్రాయం. వీరికి ఏవో లేఖిత శిక్షలు విధించి వారి సమ్మెధోరణులు ఈవిధంగా వుంటాయని తెలియచెప్పేట్లు చేయాలేగాని, అందరినీ మూకుమ్మడిగా తొలగించివేసి వారిలో అసంతృప్తి, కక్ష, పగ రేగించటం మంచిది కాదని వీరి సూచన.

ఫిరోజ్ గాంధి పథకం

ప్రభుత్వమీదంగా శ్రీ ఫిరోజ్ గాంధి ప్రవేశపెట్టిన బిల్లు పథకం ఏమాత్రం పొయిందని కొందరి అభిప్రాయం. అయితే తతిమా వారు మాత్రం ఇప్పుడో కాదు విషయం కలుగజేస్తుంది. కాని ఈ సమస్యలను ప్రాపంచిక దృక్పథంతో, జాతీయభావపరంగా చూడటం అవసరం. అస్సాం దేశంలోని ఒక భాగం. అస్సాం యువతీ యువకులు తమ చిలిపి కార్యాలు మూలంగా జాతీయ పురోభివృద్ధికి అవరోధం కల్పిస్తున్నామని గుర్తించాలి. ఈ కల్లోలాలలో విద్యార్థులు ప్రముఖ పాత్ర వహించారని విన్నాను. వీరు యువకులైన ఈ విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలను ఈ సమస్యపై ప్రదర్శించి భస్మీపటలం చేసినందుకు చాల బాధ పడుతున్నాను.

అస్సాం సంఘటనలను అతిశయోక్తులుచేసి పత్రికలు ప్రచారం చేయనే అవకాశం ఇవ్వకూడదు. ఇటీవల సమస్యల కొరకు అర్థం చేసుకుంటూ, ఇరుగుపొరుగుల సంబంధ బాంధవ్యాలను పెంపొందించుకోవటంవల్ల సాధ్యమౌతుంది.

భారత రాజ్యాంగంలో నిర్వచించబడిన జాతీయభాషలలో బెంగాలీతో పాటు ఒకటైన అస్సాం భాషను గురించి పై విధ్యానికి తావులేదు. అయితే అస్సామీలు కాని వారిని క్రిత అస్సాం రుద్దాలని జాని శాస్త్రీయకాదు. అలా జరిగితే రాజ్యాంగానికి వ్యతిరేకతలు కలుగుతుంది. ఇక ఉద్యోగాల విషయం ఉద్యోగాలనేవి అర్హతకే ప్రాధాన్యం యిస్తాయి. అభ్యర్థుల శక్తిసామర్థ్యాలను అర్హతకాని రాష్ట్రీయ జర్మీయ కారణాలు కావు అన్నారు ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ.

"వాలకుంటి ప్రజలు భాషాసమస్యపై వాదో మాట్లాడటానికి వచ్చారు. కాని మానవత్వపు గౌరవ ప్రతిష్ఠలు, భాషతో సంబంధంలేదు."

"నాగరిక సమాజంలో ప్రతి వారికీ కాస్త మాట్లాడుల పుణ్యాయనే విషయాన్ని మెట్టమొదట మనం గుర్తించాలి. దేశంలోని చట్టానికి అనుగుణంగా తన జీవితాన్ని తాను సాగించటం అనేది అందులో ముఖ్యం"

భారతదేశం సమిశాలమైంది. పలు విధ్యాలలో కూడుకున్న అనేక భాషలకూ ఆచారాలకూ, నాగరికతలకూ అవకాశమైన దేశం భారతదేశంఅయితే యీ పై విధ్యంలోనే అంతంవుంది. ఈ భిన్నత్వాన్ని పరిరక్షించటమేగా ఆశయం కావటానికి కారణం మనకు స్వరాజ్యం వచ్చింది. ఈ రాష్ట్రానికీ ఆ రాష్ట్రానికీ మధ్య తేడా లేదు. అన్ని రాష్ట్రాలకూ సమానమే. కాని రాష్ట్రాలకు పై ఆధారపడి వారు కాల్చగా పోలీసులుకూడా రుపాయలు కాల్చారు. కాని యయ్యడ్ అతని సహచరుడు సందులు గొందుల్లో పడి పారిపోయారు. యయ్యడ్‌ను పట్టుకునేందుకుతీవ్రంగాకృషిజరుగుతోంది.

'దొంగ' సాహసం

కాల్పులుజరిపి పరారీ

హైదరాబాద్, జూలై 18: అతి దొంగతనాల సంస్కృతుడు పోలీసులు ఆశ్చర్యపడిస్తున్న యయ్యడ్ విక్ అలి తనను తరుముతున్న పోలీసులపై కాల్పి పలువురిని తోసుకొని తప్పించుకొని పోయాడు.

యయ్యడ్ విక్ అలి బాడకెలిక ఒక ఇన్‌స్పెక్టరు నాయకత్వంలో పోలీసు బృందం తీవ్రంగా ప్రయత్నించి ఆ యయ్యడ్ విక్ అలి కొనుక్కున్న రివాల్వర్ తో పోలీసులపై కాల్పి పారిపోయి ఎక్కడ సహచరునితో పరారీ అయిట్లుగ తెలుస్తున్నది.

పోలీసుల యయ్యడ్‌ను తరుముకొని వెళ్లారు. కొంతదూరం వెళ్లేసరికి పోలీసులు పిట్టకు కొట్టుకొని యయ్యడ్ ప్రయత్నపడ్డాడు. వెంటనే రివాల్వరుతీసి పోలీసులవైపుకు కాల్పుగా పోలీసులుకూడా తుపాకులు కాల్చారు. కాని యయ్యడ్ అతని సహచరుడు సందులు గొందుల్లో పడి పారిపోయారు. యయ్యడ్‌ను పట్టుకునేందుకుతీవ్రంగాకృషిజరుగుతోంది.

అణ్వస్త్రప్రయోగాలకు అమెరికా తిరిగి పూనుకోదు

జినీవాసభలో శ్రీ వాడ్స్‌వర్త్ స్పష్టీకరణ

జినీవా, జూలై 18: అణ్వస్త్ర పరీక్షలకు తిరిగి ప్రారంభించాలనే ఉద్దేశ్యం అమెరికాకు ఎంతమాత్రం లేదని అణ్వస్త్ర పరీక్షలను నిషేధించటంకోసం జరుగుతున్న సమావేశంలో మాట్లాడుతూ అమెరికా ప్రతినిధి శ్రీ జేమ్స్ వాడ్స్‌వర్త్ నేడు స్పష్టంచేశారు.

భూగర్భంలో జరిగే అణ్వస్త్ర ప్రయోగాలను నిషేధించటంకోసం రష్యా పెట్టిన పరిశీలన కార్యక్రమంలో ఒక భాగంలో పశ్చిమ కాంబోడియాలో భూగర్భంలో చిన్న చిన్న అణ్వస్త్రాలను పేల్చటానికి అమెరికా ఆలోచిస్తున్నదనే వాకింగ్‌కి వార్తలను గురించిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ శ్రీ వాడ్స్‌వర్త్ తెలిపారు.

పరిశీలన కార్యక్రమంలోని ప్రయోగాలను గురించి మాత్రమే అమెరికా చేయిస్తున్నదనీ, పేటెంటు విషయమై అమెరికా అణ్వస్త్రాలతో బ్రిటిష్, ఫ్రెంచివారి నిపుణులతో ఇదివరకే చర్చించిన్నారనీ అమెరికా ప్రతినిధి చెప్పారు.

కలివరం దొమ్మా నేరం

అప్పీల్లో 35 మంది విడుదల

హైదరాబాద్, జూలై 19: న్యాయమూర్తి రెడ్డి ఇటీవల హైకోర్టులో కలివరం దొమ్మా కేసులో శిక్షలు పెట్టబడ్డ అప్పీలు పురస్కరించుకొని 81 మందిలో 35 మందిని విడుదల చేశారు. మిగిలిన ముగ్గురిపై దాఖలయిన అప్పీలు, నల్లవారు అప్పయ్య, కొండపాటి వరదరాజులు, కొండపాటి అప్పయ్య, కొండపాటి అప్పయ్య, కొండపాటి వాడయ్యలకే అయితే అప్పీలు దాఖలు విధించిన్నప్పుడు శిక్షలను భాగం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

కోస్తా జిల్లాలలోని బ్లాకులలో ప్రోగ్రెస్ అసిస్టెంట్లుగా పని చేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాలకు చెందిన అభ్యర్థులనుండి 1960 ఆగస్టు 15-వ తేదీలోగా ప్రోగ్రెస్ అసిస్టెంట్ ఉద్యోగములు 40 టికి దరఖాస్తులు కోరబడుచున్నవి. పురుషులే దరఖాస్తు చేయవలెను. ఎన్నుకోబడిన అభ్యర్థులు కాకినాడ డైరెక్టర్, బీరో ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ హైదరాబాద్ వారి ఆధీనములో శిక్షణ పొందవలెను. ఈ ఉద్యోగములు ప్రస్తుతానికి కాంట్రాక్టులు.

అర్హతలు గల అభ్యర్థులు లభించేయడల సెలెక్షన్ లిస్టు క్రింది విధముగా జరుగును.

కోటా పరీక్ష ద్వారా	...	24
వెనుకబడిన తరగతులు	...	10
నిమ్నకులములు, నిమ్నజాతులు	...	6
		40

షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలవారు లేక వెనుకబడిన తరగతుల వర్గములలో అర్హతలు గల తగిన అభ్యర్థులు తగినంతమంది లభించనట్లయితే, రిక్రూట్ చేయబడిన ఖాళీలకు "పోటీ పరీక్ష"పు బోజరయ్యే యితర వర్గముల వారినుండి దొన్ను కోబడి భర్తీ చేయబడును.

"పోటీ పరీక్ష" ద్వారా భర్తీ చేయబడు ఉద్యోగములకు నిమ్నజాతులు, నిమ్న తెగవారున్నూ, వెనుకబడిన తరగతుల అభ్యర్థులు మాత్రమే అర్హులు. ప్రాధాన్యముగా దొన్నుకోబడే యీ ఖాళీలకు పై వర్గములవారు కూడా పోటీచేసి పొందవచ్చును. యిందులకు వారికి కేటాయింపబడిన ఖాళీల సంఖ్య తగ్గించబడదు.

అర్హతలు: ఈ క్రింది పద్ధతులలో దేనియందైన సంతృప్తిపరచబడిన యే యూనివర్సిటీనుండి గాని డిగ్రీ పొంది యుండవలెను.

(ఎ) ఎకనమిక్స్ (బి) కామర్స్
(సి) స్టాటిస్టిక్స్ (డి) మేథమేటిక్స్

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్లు వారి పార్ట్ I (ఎ బి సి) కంప్యూటర్సు సర్టిఫికేటు పొందియున్న వారికి ప్రత్యేకత చూపబడును.

వయస్సు: 1-7-1960 తేదీ నాటికి 20 యేండ్లు నిండి యుండవలెను. కాని అదే నాటికి 30 యేండ్లు నిండి యుండరాదు.

జీతము: రు 90-4-110-5-150.

స్కేలులో పెంచితము ఇతర అలవెన్సులతో పెర్సి యివ్వబడును. అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో రాష్ట్రములోని యే ప్రాంతమునకైన సెలెక్షన్ కమిటీముందు ఇంటర్వ్యూకు హాజరగుటకు సిద్ధముగా నుండవలెను. స్థలము, కాలము తరువాత తెలుపబడును. దరఖాస్తులు అభ్యర్థి స్వదస్తూరిలో డూప్లికేటులో యీ క్రింద తెలిపిన నిర్ణయించిన ఫారములో పంపవలెను.

ఫారము

1. పూర్తి పేరు (పెద్ద అక్షరములు
2. తండ్రి పేరు ,,
3. ప్రస్తుత అడ్రసు ,,
4. శాశ్వతమైన అడ్రసు
5. పుట్టిన తేదీ, స్థలము
6. గడచిన 15 యేండ్లుగా అభ్యర్థి చదువుకొనిన పాఠశాలలు, కాలేజీలు, వగైరా వివరములు:

పాఠశాల లేక కళాశాల పేరు, పూర్తి అడ్రసు	ప్రవేశించిన తేది	వదలిన తేది	ఉత్తీర్ణులైన పరీక్షలు	పొందిన క్లాస్/డివిజన్
...	...	...	...	...

7. ఒక యేడాదికంటే అదనముగానున్న అడ్రసు.

తేదీ నుండి	తేదీ వరకు	నివాసపు పూర్తి అడ్రసు
		(అనగా) గ్రామం, పోలీసు స్టేషన్, జిల్లా/ఇంటి నెంబరు, సందు/వీధి, లేక రోడ్, టౌన్, జిల్లా
...	...	...

8. లాగడ ఉద్యోగములుచేసి యుండినచో, ఆ వివరములు.

చేసిన ఉద్యోగము మరియు లేక పని వివరము	ఉద్యోగ కాలము తేదీనుండి	తేదీవరకు	జీతము లేక సంతృప్తి పర్చిన శాతము
(1) ...	(2) ...	(3) ...	(4) ...

9. అభ్యర్థి పొందిన బిరుదు (షెడ్యూల్డు కులము, షెడ్యూల్డు తెగ లేక వెనుకబడిన తరగతి.)

అభ్యర్థుల పేర్లు, వయస్సు, కులము పట్టిపేట్లు అటెస్టెడ్ కాపీలు తప్పకుండా జతపర్చవలెను.

ఫీజు క్రింద రు. 10 ప్రభుత్వ ఖజానాలో చెలాయించవలెను, లేక స్టేటు బ్యాంకు నందు వలెను "XLVI—మిసలేనియస్—ఎం—మిసలేనియస్" శీర్షికన జమకట్టి చలానా పొందవలెను. ఈ విషయంగా మామూలుగా దాఖలాలు పెంపుటకు సదరు చలాను దరఖాస్తునకు జతపర్చవలెను. ప్రత్యేక తరగతులకు చెందినట్లు తెలుపుకొను అభ్యర్థులు, స్వతంత్ర అధికారముగల డిప్యూటీ తహసీల్దార్ లేక తహసీల్దార్ హోదాకు తక్కువగాని రెవిన్యూ ఆఫీసరుగారి వద్ద అభ్యర్థి వెనుకబడిన తరగతులకు లేక షెడ్యూల్డు కులములకు, లేక షెడ్యూల్డు జాతులకు చెందినట్లు ఒక సర్టిఫికేటు పొందవలెను. (సర్టిఫికేటు ఇచ్చే అధికారి పూర్తి హోదా, ఆఫీసు అడ్రసు తెలుపవలెను. ఆఫీసు సీలుకూడా వుండవలెను) ఈ పద్ధతులకు చెందిన అభ్యర్థులు ఫీజు కట్టినంత మాత్రాన్నే సరిపోదు. దరఖాస్తు "అసిస్టెంటు కిరాణీ టు గవర్నమెంటు, ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంటు డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ దక్కన్", వారికి పంపవలెను. అభ్యర్థి కడగుచున్న రోజు ఉద్యోగమునకు దరఖాస్తు చేయువరియు వారాంతపు సెలవు, అటెస్టు చేయబడిన అర్హతా పత్రములు కాపీలే పంపవలెను. పైన తెలిపిన వివరములు అసంపూర్తిగాగల దరఖాస్తులు వెంటనే నిరాకరింపబడును.

కాందిశీకుల పునరావాసమే తక్షణ కర్తవ్యం

అస్సాంప్రజకు నెహ్రూ ఉద్బోధ

భద్రతతోకూడిన నాగరిక జీవన పరిస్థితి సృష్టించాలని ప్రధాని హితవు

షిలాంగ్, జూలై 18: "భద్రతతో కూడిన నాగరిక వాతావరణాన్ని, పరిస్థితిని అస్సాం ప్రజలు సృష్టించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. భాషా సమన్వయవల్ల ఉత్పన్నమైన యిబ్బందులు మూలంగా నిరాశ్రయులైన కాందిశీకులకు పునరావాస సౌకర్యాలు కలిగించటం మన తక్షణ కర్తవ్యం. రాష్ట్రంలోనూ రాష్ట్రాంతరాలలోనూ అనేక ప్రదేశాలలో తల దాచుకుంటున్న కాందిశీకులను తిరిగి తీసుకొని వచ్చి యిందు ధ్వంసమైనవారికి క్రొత్తయిళ్ళు కట్టించి యివ్వాలి. వారి భద్రతకు సంపూర్ణమైన హామీ యివ్వాలి. గృహాలు ధ్వంసం చేయబడిన కల్లోలిత పాంతాలపై అవసరాధవ పన్ను విధించే విషయంలో-నాకేమీ ప్రమేయం లేకపోయినా - రాష్ట్రప్రభుత్వం ఆలోచించ వచ్చని సూచిస్తున్నాను." అని భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నేడు గౌహతిలోని బహిరంగ సభలో ప్రసంగిస్తూ అస్సాంలో తక్షణ కర్తవ్యాన్ని గురించి ఉద్బోధించారు.

ప్రధానమంత్రి తన 45 నిమిషాల ప్రసంగంలోనూ అస్సాంలో జరిగిన వివిధ సంఘటనలపై తన అభిప్రాయాలను వెల్లడించి భాషా కార్యక్రమాని సూచించారు.

"కాందరు రాజకీయ నాయకులు కొండ ప్రాంతాలకు ప్రత్యేక రాష్ట్రం యిస్తే సమస్య పరిష్కార మౌతుందని సూచించారు. కాని అస్సాంకు కనుక యుక్కలంగా ఖండిస్తే అస్సాంలో అభివృద్ధి మృగ్యమౌతుంది."

విద్యార్థుల పాత్ర

"ఈ భాషా సమస్యపైన జరిగిన ఆందోళనలో విద్యార్థులు చాల ప్రముఖ పాత్రవహించారని విని, వారు చేసిన ఆందోళన ఘటనలు ఏవిధంగా పరిణమిస్తాయో తెలుసుకునే వారీపని చేశారా అని ఆశ్చర్యపోయాను. దేశంలోవున్న శక్తి సామర్థ్యాలన్నీ దేశం యొక్క ఆర్థిక ప్రతిష్ఠను పెంపు చేయటానికి కేంద్రీకరింపబడవలసిన యీ సమయంలో అస్సాం సమస్యలను ఈ దృక్పథంతో సమన్వయించి చూడాలి."

"నేను రెండురోజులుగా అస్సాంలో వున్నాను. ఈ రెండురోజులలో అనేక ప్రదేశాలకు వెళ్లి కార్టర్ లోనూ, కారులలోనూ పయనించాను. అనేకవర్గాలవారు జరిగిన సంఘటనల వివరాలను పేర్కొంటూ, జరగాల్సిన దానిని సూచిస్తూ అనేక విజ్ఞప్తులు యిచ్చారు. వారు ప్రజల సమస్యలను తెలుసుకోవాలనే ఆదుర్దావుంది. వారి హృదయాంతరాళాలలో యేమి జరుగుతుందో తెలుసుకోవాలనివుంది. అస్సాంలో చాల పెద్దసంఘటనలు జరిగాయి. వారు కాలుకు పాదీ భూతంగా నిలిచివున్న కల్లోలిత ప్రదేశాలను చూశాను. వర్షాకమం కారణాన తన జీవితాన్ని మలిచి ఆనందపడ్డ వర్షాన్ని వంతరించుకొని పొందర్య కొంతలను ప్రసరించేస్తున్న బ్రహ్మపుత్ర నదీ లోయ అందాన్ని కాపాడుచేస్తున్న పెద్ద పెద్ద, దట్టమైన పంజనితమైన సల్లని నీచ్చలను చూశాను, పెద్ద పెద్ద కొండిశీకు శిబిరాలను చూశాను. ఈ వారుకాలకు ఫలితాలు కర్గంవారు కారణమని ఆరోపించటంలో కాని, ఎవరు కారణులని అన్వేషించటంలో కాని నాకు ప్రత్యేకమైన ఆసక్తి యేమీలేదు. నాదేశానికి సౌష్టవమైన ఆరోగ్యకరమైన శరీరమూ, మనస్సూ వుండాలనే దే నా అభిలాష. అంతేకాని అస్సాంలో ఉద్భవించిన యీ వ్యాధికి కారకు లెవరని అన్వేషించటానికి ఉత్సాహపడుతూ కూర్చోగా పరిశీలించటానికి యిది సమయం."

జాతి పురోభివృద్ధికి అవరోధం తగదు

"కొందరికి భాషాసమస్యలపై ఆవేశం కలుగవచ్చు. కాని కొందరికి మరి కొన్ని యితర సమస్యలపై ఉద్రేకం కలుగవచ్చు. కాని ఈ సమస్యలను ప్రాపంచిక దృక్పథంతో, జాతీయభావపరంగా చూడటం అవసరం. అస్సాం దేశంలోని ఒక భాగం. అస్సాం యువతీ యువకులు తమ చిలిపి కార్యాలు మూలంగా జాతీయ పురోభివృద్ధికి అవరోధం కల్పిస్తున్నామని గుర్తించాలి. ఈ కల్లోలాలలో విద్యార్థులు ప్రముఖ పాత్ర వహించారని విన్నాను. వీరు యువకులైన యీ విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలను యీ సమస్యపై ప్రదర్శించి భస్మీపటలం చేసినందుకు చాల బాధ పడుతున్నాను.

అస్సాం సంఘటనలను అతిశయోక్తులుచేసి పత్రికలు ప్రచారం చేయనే అవకాశం ఇవ్వకూడదు. ఇటీవల సమస్యల కొరకు అర్థం చేసుకుంటూ, ఇరుగుపొరుగుల సంబంధ బాంధవ్యాలను పెంపొందించుకోవటంవల్ల సాధ్యమౌతుంది.

భారత రాజ్యాంగంలో నిర్వచించబడిన జాతీయభాషలలో బెంగాలీతో పాటు ఒకటైన అస్సాం భాషను గురించి పై విధ్యానికి తావులేదు అయితే అస్సామీలు కాని వారిని క్రిత అస్సాం రుద్దాలని జాని శాస్త్రీయకాదు. అలా జరిగితే రాజ్యాంగానికి వ్యతిరేకతలు కలుగుతుంది. ఇక ఉద్యోగాల విషయం ఉద్యోగాలనేవి అర్హతకే ప్రాధాన్యం యిస్తాయి. అభ్యర్థుల శక్తిసామర్థ్యాలను అర్హతకాని రాష్ట్రీయ జర్మీయ కారణాలు కావు అన్నారు ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ.

4 వేల అణువుబాంబులు వేస్తే భూమండలం సర్వనాశనం

అమెరికన్ శాస్త్రజ్ఞుని హెచ్చరిక

లండన్, జూలై 18: అమెరికా శాస్త్రజ్ఞుడు జాన్ అబ్రహం లింకన్ ఇప్పటికే పరిమార్థమై ప్రత్యేక అణుశక్తి బాంబులవల్ల 80 లక్షలమంది అంగవైకల్యంగల పిల్లలు పుడుతారని గత రాత్రి బ్రిటిష్ శాంతిసంఘం సమావేశంలో చెప్పారు.

1954 లో రసాయనిక శాస్త్రానికి డాక్టర్ పాలింగ్‌కు నోబెల్ బహుమతి లభించింది. ఈయన రాయల్ సొసైటీ తన వార్షిక నోట్సులాంటి నోబెలియన్ పత్రికలో రాశారు.

"ఘోరమైన రెండుమెట్రిక్ టన్నుల 20 మెగాటన్నుల అణుబాంబులు ప్రత్యేక్షంగా 7 వేల నగరపు మైళ్ళ ప్రదేశం కలిగిన మేడియా ఖండికాకు కిల్లా ఆ ప్రాంతంలోని ప్రతి ఒక్కరూ మరణిస్తారు. కక్ష్యలో కాని అమెరికాలో కాని ఉన్నవారిలందరికీ తంతేయటం ఇలాంటి బాంబులు 800 లాం. ప్రస్తుతం ఇలాంటిబాంబులు ప్రపంచంలో దండిగా ఉన్నాయి. 4 వేల బాంబులు ప్రేల్చితే భూమిమీద మానవజీ

సామర్లకోట పురపాలక సంఘానికి ప్రభుత్వ తాఖీదు

అధికారదుర్వినియోగం జరిగినట్లు ఆరోపణ

సామర్లకోట, జూలై 17: సామర్లకోట పురపాలక సంఘంలో అధిక సంఖ్యాక వర్గంగా ఉన్న కమ్యూనిస్టు సభ్యులు పార్టీ ప్రయోజనాలకోసం అధికారాన్ని దుర్వినియోగంచేసి, పురపాలకసంఘాల చట్టంలోని నిబంధనలను అతిక్రమించారని ఆరోపిస్తూ, సంజాయిషీ చెప్పవలసిందని రాష్ట్రప్రభుత్వం తాఖీదు పంపింది.

ఈ పరిశీలనలో శాసనంలోని 41 (1) వ నిబంధన ప్రకారం పురపాలక సంఘాన్ని ఒక సంవత్సరంపాటు దేనుకు రద్దు చేయరాదో, తాఖీదు అందిన రోజే లేదా గరిష్ఠం 30 రోజులలోగా తెలియజేయాలని కూడా ప్రభుత్వం పేర్కొన్నది.

ప్రభుత్వం చేసిన ఆరోపణలు: "పురపాలకసంఘం బుద్ధిపూర్వకంగా, ప్రతి పక్ష సభ్యుల వార్డులలో ప్రాథమిక పదుపాయాలు కలిగించటంపట్ల హానికర వివక్ష చూపించింది. ఈ వార్డులలో జరగాల్సిన కమిషనర్ సూచించిన మూడు పెట్టుబడి పనులను మినహాయించింది. పురపాలక సంఘాధ్యక్షులుకి అనుకూలురుగా ఉంటే ఇద్దరు సభ్యుల వార్డులలో రెండు తప్ప మిగతా పనులన్నీ చేయించింది."

ఈ పురపాలక సంఘం మొదటిలో ప్రారంభించిన మొత్తం 11 పనులలో (రు. 28,215 ఖర్చు కాగల పనులు) రెండు పనులు మాత్రమే (రు. 530 ఖర్చు కాగల పనులు) ప్రతిపక్ష సభ్యుల వార్డులకు సంబంధించినవి. పురపాలక సంఘం పక్షపాతం, పార్టీ అభిమానంతో మెడిన వైఖరి ఈ చర్యవల్ల కూడా చూపించబడుతోంది.

రు. 1000, అంతకు తక్కువ ఖర్చు అయ్యే పనులను పురపాలక సంఘం కాంట్రాక్టర్లకు సంఘం, ఇద్దరు కాంట్రాక్టర్లకు మాత్రమే అప్పగిస్తూ, పక్షపాతం చూపుతోంది. వీరిద్దరు పురపాలక సంఘాధ్యక్షుని బంధువులకు చెందిన వారు. అంతే కాక జరుగవలసిన పనులను విభజించటం లేదు. సమాజిక కాంట్రాక్టర్లు 16 మంది ఉండగా, ఇద్దరికి మాత్రమే పనులు అప్పగించటం పురపాలకసంఘం పక్షపాతానికి నిదర్శనం.

"రాజమండ్రి ప్రభుత్వ న్యాయవాది కొచ్చిన కలహాలను పెడచెవిని పెట్టి, సివిల్ కోర్టులలో జిల్లా మున్సబులు ఇచ్చిన తీర్పులపై అప్పీళ్లుచేసి పురపాలక సంఘం నిధులను వృథాగా ఖర్చు చేయటం జరిగింది."

"పురపాలక సంఘాధ్యక్షుడు అధ్యక్షుడుగాను, ఎనిమిదిమంది కాన్సిలర్లు కార్యవర్గ సభ్యులుగాను వ్యవహరిస్తున్న డి. ఎస్. ఎ. కార్మిక సంఘం, కమిషనర్ అనుమతి నిరాకరించిన కొందరు కూడా భవనాల నిబంధనలను అతిక్రమించి ప్రహరీగోడ, షెంకుటిట్లు నిర్మించింది. ఆ తరువాత కమిషనర్ అక్రమాలను అడగొట్టించేందుకు పూనుకోగానే, కార్మిక సంఘం విజ్ఞప్తి పై పురపాలక సంఘం పక్షపాతం చూపుతుంది. ఈ విషయాన్ని పురపాలక సంఘం ముందు ఉంచారు. ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించినా పురపాలక సంఘం అస్పష్టమైన తీర్మానాన్ని ఆమోదించింది. కార్మిక సంఘ ధర్నాన్ని కమిషనర్ అడగొట్టించ కుండా నిరోధించేందుకు, కాలయాపన చేయడానికి మాత్రమే ఈ తీర్మానం ఉద్దేశింపబడింది." (స్వ. వి.)

చిత్రకూటం

హైదరాబాద్, జూలై 18: భద్రాద్రి ఆలయం అభివృద్ధి విషయంలో ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి ఈ క్రింది విషయాలు కూడా తమ నివేదికలో పొందుపరిచారు

'చిత్రకూటానికి ఎదురుగా వున్న ఖాళీ స్థలంలో ఇప్పుడు పాటక చేరీలు జరుగుతున్నాయి. చక్కని కాలక్షేపము జరుగుటకు వీలుగా ఇక్కడ ఒక మంటపాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. చిత్రకూటాన్ని చక్కని మందిరముగా మార్చాలి. ఆలయాని కంతకు నాలుగువైపుల నాలుగు గోపురాలు మూడు మాత్రమే వుండాలి. ప్రధాన ద్వారాని కెదురుగా రాజ గోపురాన్ని నిర్మించాలి. భద్రగిరిపై చక్కని పుష్పాన వనాన్నికూడా అంచులో పెంచాలి మంచి ప్రాకారాన్ని ఏర్పరచాలి. యాత్రికులకు నడ్రాలు కట్టించాలి. స్వామివారి కల్యాణోత్సవానికి రమ్యమైన కల్యాణ మండపాన్ని నిర్మించాలి. యాత్రికులదగ్గర డబ్బు పుచ్చుకొని భోజనము ఫలహారము పెట్టే వసతిని దేవస్థానమువారు కల్పించాలి."

"ఏమిచేసినా ఈ ఆలయ పవిత్రతను సంప్రజాయాన్ని కేవస్థానము వారు కాపాడాలి. భారత దేశములోని ఇతర ఆలయాలకు ఇది ఆదర్శ దేవాలయం కావాలి."

తంతి, తపాలా, టెలిఫోన్ వార్తలపై నిషేధం రద్దు

న్యూఢిల్లీ, జూలై 17: సమ్మెసందర్భంలో, తంతి, తపాలా, టెలిఫోన్ వార్తలపై విధించిన సమస్త నిర్బంధాలను ఉపసంహరించినట్లు తంతి తపాలా శాఖ నేడొక ప్రకటన చేసింది.



16 మిల్లీ మీటర్ల సినీ సౌండ్ ప్రొజెక్టరు తయారీ

మద్రాస్ కారాలయం 'కాంకోస్' కృషి

దేశంలోని ఇతర పారిశ్రామిక వాడల కంటే గిండీపద్దగల పారిశ్రామికవాడ బాగా పురోగమించింది కేంద్ర వాణిజ్య పారిశ్రామిక మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, ప్రశంసించి ఉన్నారు. కేంద్ర మంత్రి వ్యక్తం చేసిన ఈ అభినందనీయమైన అభిప్రాయానికి ఈ వాడలోని ఒక సంస్థ ఆమ్కో ఇంజనీరింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ మజీద్ కాజీ మహత్తరమైన నిదర్శనాన్ని సంతరించారు. ఈ సంస్థ తన తొలి 16 మిల్లీ మీటర్ల సినీసౌండ్ ప్రొజెక్టర్ ను తయారు చేసింది. లక్షు పారిశ్రామిక రంగంలో ఇదొక ప్రధాన ఘట్టం కావచ్చుటికీ, ఒక సుహృత్కార్యాన్ని సాధించినట్టుమాత్రం చెప్పక తప్పదు.

గిండీ పారిశ్రామికవాడ సమీపాన వున్న విశిష్టమైన మరమ్మతు(సర్వీసింగ్) పదుపాయాలను ఈ ఆమ్కో సంస్థ పూర్తి వినియోగించుకోవటం గమనార్హం. దీనిమూలంగా ప్రొజెక్టర్ విడిభాగాలలో సూటికి 80 శాతంలకు తక్కువ గాకుండా దేశీయంగా ఉత్పత్తి చేయటానికి వారికి అవకాశం లభించింది. పోతే 20 శాతం విడిభాగాలనుమాత్రం విదేశాలనుంచి దిగుమతి చేసుకోవటం జరిగింది.

ఇప్పుడు ప్రప్రథమంగా తయారు చేయబడిన ఈ ప్రొజెక్టర్ ప్రొజెక్టరు పారిశ్రామికవాడ వార్షిక ప్రదర్శనలో ప్రారంభోత్సవం జరుగుతుంది. ఈ సంవత్సరం ఆగస్టునుంచి మామూలు ఉత్పత్తి ప్రారంభం అవుతుందని తెలుస్తున్నది.

ఇంతేకాకుండా 35 మిల్లీ మీటర్ ప్రొజెక్టర్కు కావలసినవర్క్ టాంపులు కూడా యీ ఇంజనీరింగ్ సంస్థలో ఉత్పత్తి అవుతున్నాయి. కావలసిన విడిభాగాలలో ఒక్క 10 శాతం మాత్రమే దిగుమతి చేసుకోబడుతున్నాయి. మిగతావి ఇక్కడే తయారవుతున్నాయి. ప్రైవేటులకు పారిశ్రామిక పేటలు తమ వస్తువుల తయారీకి కావలసిన వాటిని సాధించటానికి పారిశ్రామిక వాడ ఎంతగా ఉపకరిస్తుందో ఇది చక్కగా నిరూపిస్తుంది. ఉక్కుకు యంత్రాలు, వేడినీరు కాశేయంత్రాలు, బాయిలర్లు; పారిశ్రామిక సంబంధమైన ప్లాస్టిక్ వస్తువులు, సినిమా పరికరాలు, ఈ ఇంజనీరింగ్ సంస్థలో ఉత్పత్తి అవుతున్నాయి.

'కాంకోస్' సినీ సౌండ్ ప్రొజెక్టర్ ప్రత్యేక లక్షణాలు

మరమరలాడే జామ్మ — 2/1.6 ప్రమాణంలో గట్టి పూతగల కటకము (హార్ట్ కోటెడ్ లెన్స్) 750 లక్ష 1000 కొట్ల లాంపు ప్రకాశం 80 శాతం అధిక ప్రకాశము-నిర్దుష్టమైన ప్రొజెక్షను.

ప్రత్యేక మైక్రోఫోను ఫోటో ఇన్ పుట్సుతో మంచి సుస్పష్టమైన ధ్వని శక్తివంతమైన 12 వాట్ల ఆంప్లిఫయర్ ఉత్తమమైన 8" స్పీకర్-110 లక్ష 220 వోల్టుల ఏ.సి మెయిన్ శక్తిపై మీద పని చేస్తుంది. ప్రత్యేక లోహమిశ్రమమైన ఉక్కు గేర్లుభాగాలు అమర్చబడటంవల్ల తరుచుగా కందెన (లూబ్రికేషన్) చేయవలసిన అవసరం ఉండదు. విద్యుచ్ఛక్తి సహాయంతో సమస్థితిలో అమర్చబడిన సౌండ్ డ్రమ్ము, ఫ్లేమిల్-నిశ్శబ్దంగా పనిచేస్తుంది. ఆటో మాటిక్ రీవైండింగ్ ఏర్పాటు పనితనంలోను వస్తువులోను ఏ విధమైనలోపాలు ఉండవని ఒక సంవత్సరం గ్యారంటీ ఇవ్వబడింది.

ఉష్ణదేశాల వాతావరణానికి అనుగుణంగా తయారుచేయబడింది. (ట్రాపికల్ టైప్) సినిమాకు సంబంధించిన పరికరాల తయారీలో 20 సంవత్సరాల అనుభవంగల భారతీయనిపుణులచే మన ప్రత్యేక అవసరాలకు తగినట్లుగా దీనిని తయారుచేయబడ్డది.

ఒక పెట్టెలో అమర్చబడిన పోర్టబుల్ ప్రొజెక్టరు లిడ్ లోకి ఏర్పాటు చేసిన స్పీకర్-రవాణా చేయటం సులభం. దృశ్యశ్రావ్యకమైన విద్యాబోధనకు, ఇంకా ఫ్యాక్టరీలు, మిల్లులు, తదితర సంస్థలలో పాఠశాలల విద్యకు, సంచారశకటాలలో పంచవర్ష ప్రణాళిక తాలూకు సాంఘిక సంక్షేమము, ఆరోగ్యము, కుటుంబనియంత్రణ, చిన్న మొత్తాలపొదుపు, మద్యపాన నిషేధము, వ్యవసాయము మొదలైన కార్యక్రమాలలో శీఘ్రగతి అనువైనది.

'కాంకోస్'

16 మిల్లీ మీటర్ల సినీసౌండ్ ప్రొజెక్టర్ ఆమ్కో ఇంజనీరింగ్ కార్పొరేషన్చే భారతదేశంలో తయారుచేయబడినది.

పశ్చిమ, కేంద్ర రైల్వేలలో యథాస్థితి

బొంబాయి, జూలై 17: కేంద్ర ఉద్యోగుల సమ్మె విరమణతో తంతి తపాలాలు, టెలిఫోన్లు, పశ్చిమ, కేంద్ర రైల్వేలలో ఆదివారంనాడు మామూలుగా పనిచేసే పరిస్థితులు నిర్వడ్డాయి.

ఆదివారం సెలవుకావటంవల్ల కేంద్ర ప్రభుత్వం తాలూకు ఖాళాసంస్థలు నేకు మాయాబడి ఉన్నాయి. అయితే క్రిందటివారంనుంచి పేరుకొని ఉన్న పనిని వేగు వేగుగా విభజించటంకోసం కొద్దిమంది ఉన్నత ఉద్యోగులు తమ తమ [illegible]

రాష్ట్రవార్తలు

గుంటూరు

హిందూ కళ్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యాన స్థానిక థియొసాఫికల్ సొసైటీ హాలులో వి వే కానందుల వర్ధంతి ఉత్సవం శ్రీ మాచిరాజు నరసింహారావు అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు ఎక్కిరాల కృష్ణమాచార్యులు, పి. వి. రమణమూర్తిగార్లు ప్రసంగించారు.

* * *

శ్రీనాగార్జున మూలికా ప్రదర్శన శాల ఆవరణలో ఆయుర్వేద చికిత్సాపద్ధతుల క్రమశిక్షణ చర్చించుటకు జరిగిన ప్రత్యేక సమావేశమునకు ఆంధ్ర ప్రదేశ ఆయుర్వేద మహామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజు మోహన్ అధ్యక్షతన వహించారు. శ్రీయుతులు వేదాంతం రామకృష్ణమాచార్యులు, అల్లంరామయ్య, గుంటూరు జిల్లా ఆయుర్వేద వైద్య మండలి అధ్యక్షులు శ్రీ శిరిపురపు శేషుమాధవరావు మాట్లాడారు. శ్రీ రాంపల్లి రామజోగి వందనాలతో సభ ముగిసింది.

చీరాల

మార్కండేయ కళాసమితి ద్వితీయ వార్షికోత్సవం యునిసిపల్ థియేటరులో శ్రీ పి. కమలాకరరావు అధ్యక్షతన జరిగాయి. శ్రీ అక్కల కోటయ్యగారు ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు శింగరాజు నాగభూషణరావు ఆర్. వీరాస్వామినాయుడు, రావిపూడి వెంకటాద్రి, కొమాండూరి శ్రీనివాసాచార్యులు డాక్టర్ కె. సదానందరావు, కారెపు అప్పలస్వామి, అవుల గోపాలకృష్ణమూర్తి, దాసరి దలపతిరావుగార్లు పాల్గొన్నారు. నాటక ప్రదర్శనలు జరిగాయి. సమితి డాక్టర్ సదానందరావుగారు 116 రూపాయలు, పురపాలక సంఘం అధ్యక్షులు 58 రూపాయలు విరాళమిచ్చారు. కొత్త కార్యవర్గంగా శ్రీయుతులు డాక్టర్ కె. సదానందరావు (అధ్యక్షుడు) అచ్చారు సుబ్రహ్మణ్యం (ఉపాధ్యక్షులు) కొజా సుబ్బారావు (కార్యదర్శి) పడవల వెన్నకేశవులు (సహాయ కార్యదర్శి) బంగార రామలింగేశ్వరరావు (నాటక విభాగం అగ్గిపెజరు) గోలు ఓబులు, చిట్రా కృష్ణారావు, ఖాళాల్లి సత్యనారాయణ, పెండెం క్రిష్ణారావు, దామర్ల వరదయ్య(సభ్యులు)గార్లు ఎన్నికైనారు.

బళారి

అఖిలభారత కాంగ్రెసు కార్యాలయం శాశ్వత కార్యదర్శి శ్రీ పి. చక్రవర్తి, ఇక్కడ జరిగిన బళ్లారి జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ సేవా సహకార సంఘాల ప్రాధాన్యాన్ని వివరించారు. పంచాయతీ రాజ్య నిర్వహణలో కాంగ్రెసు కార్యకర్తల దృక్పథం మార్పు చెందాలన్నారు. సామాన్య ప్రజలకు దేశం ఎదుర్కొన్న సమస్యలపై చైతన్యం కలిగించాలని కోరారు. శ్రీ హెచ్. రామలింగారెడ్డి సభ్యులకు స్వాగతం చెప్పారు. జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ టి. కృష్ణమూర్తి అభివందనాలు చెప్పారు.

కోరుకొల్లు

భీమవరం తాలూకా కోరుకొల్లులో అన్నపూర్ణాదేవి మహిళాసంఘం యాజమాన్యాన బాలికల ప్రాథమిక పాఠశాలను జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కలిదిండి విజయసింహరాజు అధ్యక్షతన జరిగిన సభలో పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపిరాజుగారు ప్రారంభోత్సవం చేశారు. మహిళాసంఘం అధ్యక్షురాలు శ్రీమతి మంతెన లీలావతమ్మ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ పాఠశాలకు సర్దార్, దండు నారాయణరాజు పేరు పెట్టాలని సూచించారు. ఈ సభలో శ్రీ ఉద్దండరాజు రామం (ఎం.పి.) గోకరాజు శ్రీరామరాజు, చెరుకువాడ వెంకట సుబ్బారావు, శ్రీమతి పరకాల సుశీలమ్మ, గాదిరాజు లక్ష్మమ్మగార్లు ప్రసంగించారు. శ్రీ తిల్లాప్రగడ సత్యనారాయణమూర్తిగారి యోగాసన ప్రదర్శనాలు జరిగాయి. శ్రీమతి లీలావతమ్మగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

మార్కాపురం

మార్కాపురం గృహనిర్మాణ సంఘం కోసం స్థానిక ప్రముఖులు తాత్కాలిక సంఘాన్ని నియమించారు అందులో శ్రీయుతులు పి. వి. రమణయ్య, యం. సులమయ్య, యం. సి. హెచ్. బసవయ్య, ఇ. నరిశిరెడ్డి, టి. వి. సుబ్బయ్య, ఇనపకోళ్లి అచ్చయ్య, వి. నరసింహారావుగార్లు వున్నారు. సభ్యులను చేర్పించడానికి, వాటా ధనం వసూలు ప్రయత్నాలు చేస్తున్నారు.

భీమవరం

స్థానిక పత్రికసంఘ భవనంలో జరిగిన వసంతిభారతి సమావేశంలో శ్రీ దినుమర్తి సీతారామస్వామి (భీమవరం కళాశాల ప్రాచ్యభాషా పీఠాధిపతులు) రచయిత-సమాజ-ప్రేక్షకుడు అనే విషయంపైన ప్రసంగించారు. ఉపన్యాస ప్రారంభంలో శ్రీ చోడవరపు గాంధర్వ స్వామి తెలిపారు. శ్రీ తిరువళ్లి వెంకన్నశాస్త్రి, శ్రీ కందర్ప గౌరీపతి పుష్పమాలలు సమర్పించారు.

విశాఖపట్టణం

పట్టణ హిందీ ప్రేమిమండలి అధ్వర్యాన ఏ. వి. ఎన్. కాలేజీలో హిందీ యోగ్యతాపత్రిక వితరణోత్సవము జరిగింది. సభకు ప్రేమిమండలి అధ్యక్షులు శ్రీ కాకుమాని సూర్యప్రకాశం అధ్యక్షత వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సూర్యనారాయణపట్నాయక్ హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు యోగ్యతాపత్రములు, పుస్తకాలు బహూకరించారు. మండలి కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. ఎస్. నారాయణ వార్షిక నివేదిక సమర్పించారు. సంయుక్త కార్యదర్శి శ్రీ వేమూగంటి అనంతరావు నవ్యవాదాలతో సభ ముగిసింది.

విశాఖపట్టణ గాంధీతత్త్వ ప్రచారక కేంద్రములో హిందీ భాషాభిమానుల సమావేశానికి దక్షిణ భారత హిందీ ప్రచారసభ విశాఖశాఖ గౌరవ కార్యదర్శి శ్రీ ఎ. వి. ఆర్. ఎస్. నారాయణ అధ్యక్షతన వహించారు. ఆచార్య శ్రీ దిసుమర్తి రామస్వామి హిందీ శిక్షణ తిరగతులకు ప్రారంభోత్సవము గావించారు. శ్రీయుతులు ఏ. శ్రీహరిరావు, కె. వి. సుబ్బారావు, శ్రీమతి ఎం. సూర్యకాంతమ్మ ఉపన్యసించారు. శ్రీ కర్తి రామమూర్తి వందన సమర్పణతో సభ ముగిసింది

కవుతరం

శ్రీ కొనూరి దామోదరయ్య పరిషత్తు హయ్యర్ సెకండరీ స్కూలులో వన మహోత్సవం, ప్రణాళిక బాగోత్సవాలు వైభవంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. వి. ఎన్. కృష్ణమూర్తి ఈ ఉత్సవాల ఉద్దేశ్యాలను వివరించారు. 30 సంవత్సరాలుగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పని చేసిన శ్రీ పి. సుబ్బారెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంలో ఉపాధ్యాయులు ఆయనకు పిడ్లోకులు బింగు చేశారు. భగవద్గీత, చేతికర్ర బహూకరించారు.

పల్లూరు

పల్లూరు హైస్కూలు ఎ. సి. సి. విద్యార్థులు స్కూలు ముందు భాగమున ఒక పర్లాంగు గోడను శ్రమదానంతో నిర్మించినందుకు విద్యార్థులను కొని యోడుతూ పంచాయతీబోర్డుఅధ్యక్షులు శ్రీ పల్లూరి నరసింహమూర్తి, స్కూలు హెడ్ మాష్టరు శ్రీ వేమూరి శేషగిరిరావు మాట్లాడారు.

పొన్నూరు

సీనియర్ టెక్ గ్రూపులు ఎనిమిదవ తరగతి పరీక్షలో గెలు పొందినవారికి సర్టిఫికేట్ల బహూకరణసభ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కె. వంకయ్య అధ్యక్షతన జరిగింది. పి. వి. యస్. కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు పి. బుచ్చినాయుడు, వి. సుబ్బారాయుడు, కె. వంకయ్యగార్లకు సన్మానం జరిగింది. సభలో శ్రీయుతులు పి. శ్రీరామిరెడ్డి (హెడ్ మాష్టరు.) ఎ. ఆదినారాయణ, (సీనియర్ డిప్యూటి ఇన్స్పెక్టరు) పి. వెంకటరత్నం, జి. గోపాలకృష్ణమూర్తి, పి. సుబ్బయ్య, డి. నారాయణరావు, కె. యల్. కొంతారావుగార్లు సభలో ప్రసంగించారు.

కర్నూలు

ఆంధ్రప్రదేశ్ శాసనసమండలికి శాసన సభనుండి తిరిగి ఎన్నికైనందుకు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డిని అభినందిస్తూ నందికొట్కూరు తాలూకా, పట్టణ కాంగ్రెసు సంఘాలు సన్మాన సభ ఏర్పాటు చేశారు. సభకు తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు బి. బసిరెడ్డి, బి. తిమ్మారెడ్డి, శేషగిరిరావు, తిలక్, గంగిరెడ్డి, తిరుపతియ్య ఆచారి, యం. పులిసేనప్ప, సంగయ్య యింకా తదితరులు శ్రీ సుబ్బారెడ్డిసేవను కృషిని కొనియాడుతూ మాట్లాడారు.

సంగం జాగర్లమూడి

స్థానిక మహిళా సమాజం సర్వసభ్య సమావేశం భారతి శిశు సంక్షేమ సంఘం ఆంధ్రశాఖ గౌరవ కార్యదర్శి శ్రీ పి. సి. ఆర్. అంజనేయులు అధ్యక్షతన జరిగింది. సమాజం కార్యదర్శి శ్రీమతి కొత్తిరంగమాంబ నివేదిక సమర్పించారు. కొత్త కార్యవర్గంగా శ్రీయుతులు పి. జానకమ్మ (అధ్యక్షురాలు) కె. రంగమాంబ (గౌరవ కార్యదర్శి) పి. రాజ్యలక్ష్మమ్మ (సహాయ కార్యదర్శి) కె. లక్ష్మీనరసమ్మ (కోశాధికారి) పి. విమలాదేవి, పి. సరోజినీదేవి, కె. సీతారామమ్మ, డాక్టర్. కె. సత్యవతి, కె. తాయారమ్మ (సభ్యులు) గార్లు ఎన్నికైనారు.

సామర్లకోట

తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు ముస్లిం సంఘం శ్రీ ఎం. ఏ. సత్తార్ అధ్యక్షతన ఇక్కడ సమావేశమై శాసన పరిషత్తుకు ఈ సభ్యత్వం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెసు ముస్లిం అభ్యర్థులు శ్రీయుతులు అబ్దుల్ యూసుఫ్, కె. మహమ్మద్దీన్ బోడిపోతవరంపట్ల అందోళనను ప్రకటించారు. ఇది రాష్ట్రంలోని మైనారిటీ వర్గాలు ప్రాతినిధ్యాన్ని తగ్గిస్తున్నదంటూ ఈ సందర్భంలో మైనారిటీలకు జనాభాకు బట్టి ప్రాతినిధ్యమివ్వాలని అఖిలభారత కాంగ్రెసు సంఘం పంపిన సర్క్యులర్ ను గుర్తుకు తెచ్చారు. ఆంధ్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు పరిశీలన ప్రతినిధులను ఎన్నుకున్నప్పుడు ఇలాంటి పోటములు సంభవించేవి కావన్నారు.

ఏజంట్లు కావలెను

అనేక రంగుల కలియికలతోగల మా ఆఫ్ సెట్ క్యాలండర్లకు ఆర్డర్లు లాభసాటి మరతులపై బుక్కు చేయుటకు పలుకుబడిగల ఏజెంట్లు కావలెను. పండగలాదిగా కొత్తివుమువాలు గలవు. ఏజెన్సీ మరతులకు వ్రాయండి: Calendar Man, 92, Pathuriaghat street, Calcutta-6.



మంతెన ఆరోపణలు

నలుగురు గుంటూరుజిల్లా శాసనసభ్యుల జవాబు

నిడుబ్రోలు, జూలై 18: క్రమశిక్షణ కలిగిన కాంగ్రెసువాది ఒక మంత్రిమీద చేసే ఆరోపణలను కేంద్రపార్లమెంటరీ బోర్డుముందు పుంచవలసి వుంటుందని, ప్రజల్లో కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మంతెన వెంకట్రాజు (ఎం. ఎల్. ఏ.) అలాచేయకపోగా రేపల్లె రాజకీయ సభలో సహకారమంత్రి పాలనను బహిరంగంగా విమర్శించాడనే ఆరోపణను తాము చేసినట్టుగా శ్రీయుతులు ప్రగడకోటయ్య (ఎం.ఎల్.ఏ.) జి. మెర్లరమాకాంతిరావు (ఎం.ఎల్.ఏ) పుతుంబాక శ్రీరాములు (ఎం.ఎల్.ఏ) బాచిన సుబ్బారావు (ఎం.ఎల్.సి.) గార్లు ప్రకటించారు.

ఇప్పుడు శ్రీ వెంకట్రాజు ఒక ప్రకటనద్వారా సహకారమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిమీద మరికొన్ని ఆరోపణలు చేయడం, మేము ఆయనమీద చేసిన ఆరోపణను మరింత దృఢపరుస్తున్నట్లయింది" అని వీరి ప్రకటనలో ఉదాహరించారు.

బహుశా ఈ వ్యవహారం కేంద్ర పార్లమెంటరీబోర్డు ముందుకుపోకుండా నివారించడానికికాబోలు, తాము కార్యదర్శిగావున్న ప్రదేశ్ కాంగ్రెసు, దీనికి ఒకదురాలోచన సంఘాన్ని నియమించాలని కోరుతున్నారంటూవీరిలాఅన్నారు:—

"మంత్రులు సమష్టి బాధ్యతతో వ్యవహరిస్తారని, ఒకమంత్రి పాలనమీద జరిగే ఆరోపణ మొత్తం మంత్రివర్గం మీద జరిగినట్టు కాగలదని, శాసన సభ్యులుగా మాకు తెలుసు. కనక ఈవేళ ఈ విషయాన్ని పార్టీ నాయకుని దృష్టికి తెస్తున్నాము"

చీరాల సభలో శ్రీ ప్రగడకోటయ్య మీద శ్రీ వెంకట్రాజుచేసిన విమర్శ బాధ్యత కలిగిన కాంగ్రెసు శాసనసభ్యుడు, అందులోను ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శివంటి పదవిని నిర్వహిస్తున్నవారు చేయవలసిన పనికాదన్నారు. శ్రీ వెంకట్రాజు, ఆయన అనుచరులు ఎన్నికలలో కొందరు కాంగ్రెసు వారులను నోడించడానికి అనుసరించిన ఇలాంటి వ్యూహాలు గుంటూరు జిల్లాలో కాంగ్రెసులో గ్రూపులు నాయకులలో అపార్థాలకు కారణమైన కన్నాను. కన్నే [illegible]

ఎన్నికలలో శ్రీ కోటయ్యను ఓడించాలని చీరాల బహిరంగసభలో తాను చేసినట్టుగా వచ్చిన ఆరోపణల నిజానిజాలను గురించి శ్రీ వెంకట్రాజు మనస్సాక్షిగా ఆలోచించుకోవాలని సూచించారు.

దేశంలో పెద్దదిగావున్న, పెక్కుమంది కేంద్ర రాష్ట్రమంత్రులు, రిజర్వ్ బ్యాంకు గవర్నరు, జవుళి వ్యవహారాల కమిషనర్ వంటివారి సున్నిత పొందిన ఆంధ్ర చేనేత సహకారసంఘం వ్యవహారాలను వర్ణాప్తు చేయాలని శ్రీ వెంకట్రాజు చేస్తున్న వాదనను గురించి వీరు తమ ప్రకటనలో ప్రస్తావిస్తూ యీ సంస్థకు చెడ్డపేరు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో యీ సంఘం ఉద్యోగులకు చెందిన కమ్యూనిస్టుసంఘం అధ్యక్షుపదవిని శ్రీ వెంకట్రాజు స్వీకరించారని ఆరోపించారు. ఈ బాధ్యతను ఆయన ఎందుకు స్వీకరించిందీ వివరించవలసి వుంటుందన్నారు. శ్రీ వెంకట్రాజు అధ్వర్యాన గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ రహస్యానికి ఎరువుల కుంపిణీ లోపాలను గురించి కొందరు కాంగ్రెసు శాసన సభ్యులు చేసిన ధైర్యదులకు ప్రతిగా చేసిన సొసైటీ మీద నిరాధారమైన ఆరోపణలు చేయడంకోసం శ్రీ వెంకట్రాజు బహిరంగంగా ఇలా కమ్యూనిస్టులతో చేతులు కలిపారని వివరించారు. ఆరోపణల దర్యాప్తు అనంతరం ఎరువుల పంపిణీ వీరినుంచి తప్పించారని, అందువల్లనేకాబోలు శ్రీ వెంకట్రాజు ఇప్పుడు సహకారమంత్రిమీద తాను విమర్శ చేసివుండవచ్చునంటూ వీరు తమ ప్రకటనను ఇలా ముగింపుచేశారు.

"శ్రీ రాజు డైరెక్టరుగా, అధ్యక్షులుగావున్న గుంటూరుజిల్లా సహకార కేంద్ర బ్యాంకి (తెనాలి) జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటి(గుంటూరు) లతోసహా సహకారసంస్థ నిర్వహణను గురించి అయినా సమగ్రమైన దర్యాప్తును చేయు కోరుతున్నాము. దీనివల్ల సహకారమంత్రిమీద, శ్రీ ప్రగడ కోటయ్య మీద శ్రీ వెంకట్రాజు చేసిన ఆరోపణలు నిజమా అనేది ప్రజలు తెలుసుకొనడానికి [illegible]" (స్వ. వి.)

పశ్చిమ, కేంద్ర రైల్వేలలో యథాస్థితి

బొంబాయి, జూలై 17: కేంద్ర ఉద్యోగుల సమ్మె విరమణతో తంతి తపాలాలు, టెలిఫోన్లు, పశ్చిమ, కేంద్ర రైల్వేలలో ఆదివారంనాడు మామూలుగా పనిచేసే పరిస్థితులు నిర్వడ్డాయి.

ఆదివారం సెలవుకావటంవల్ల కేంద్ర ప్రభుత్వం తాలూకు ఖాళాసంస్థలు నేకు మాయాబడి ఉన్నాయి. అయితే క్రిందటివారంనుంచి పేరుకొని ఉన్న పనిని వేగు వేగుగా విభజించటంకోసం కొద్దిమంది ఉన్నత ఉద్యోగులు తమ తమ [illegible]